


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 22 జూలై 2025 10 పేజీలు


# వర్గ పోరుతో పార్టీలు సతమతం...



## - కాంగ్రెస్, బిజెపిలలో వర్గ పోరు
## - టికెట్ల కోసం ఆశావాహుల ఆరాటం











సూర్య, హుజురాబాద్

ఎన్నో రోజులుగా గ్రామీణ ప్రాంత రాజకీయ నాయకులను ఊరిస్తున్న స్థానిక సంస్థల నోటిఫికేషన్ త్వరలో రానుందని ప్రచారం ఊపందుకోవడంతో రాజకీయ పార్టీలలో ఉన్న కార్యకర్తలు నాయకులు తమ టికెట్ల కోసం ఆరాటం మొదలైంది. హుజురాబాద్ నియోజకవర్గంలో అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బిజెపిలలో టికెట్ల కోసం అధిష్టానంపై తమదైన రీతిలో నాయకులు ఒత్తిడి పెంచుతున్నారు. గతంలో ప్రజా ప్రతినిధులుగా ఉన్నవారు తిరిగి తమకే టికెట్లు రావాలని ఆశిస్తుండగా, కొత్తగా పార్టీలో చేరి నాయకులుగా ఎదిగిన వారు సైతం ఎప్పటికీ పాత కాపులకేనా కొత్తనీరుకు స్థానం లేదా అంటూ అధిష్టానం పై కారాలు మిరియాలు నూరుతున్నారు. నియోజ కవర్గంలో ముఖ్యమైన మూడు పార్టీల్లో విభిన్న పరిస్థితులు నెలకొని ఉన్నా యి. కాంగ్రెస్ పార్టీలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు, ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్‌ల వర్గాల మధ్య ఆదిపత్య పోరు నడుస్తుంది. బిజెపిలో కేంద్ర మంత్రి బండి సంజయ్, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్‌ల వర్గాల మధ్య పోరు తారాస్థాయికి చేరుకుంది. ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్ఎస్‌లో మాత్రం పెద్దగా వర్గాలు లేకపోయినా టికెట్లు ఆశిస్తున్న పాత, కొత్త నాయకుల మధ్య వైరుధ్యం మాత్రం కనబడుతుంది.




2లో

# నూతన రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

2లో



- జూలై 25 నుంచి ఆగస్టు 10 వరకు మండల కేంద్రాలలో రేషన్ కార్డుల పంపిణీ
- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు - జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



కరీంనగర్ జిల్లాలో.....



జగిత్యాల జిల్లాలో.....



రాజన్న సిరిసిల్ల జిల్లాలో.....



పెద్దపల్లి జిల్లాలో.....

# వర్గ పోరుతో పార్టీలు సతమతం...

సూర్య, హుజురాబాద్

**- కాంగ్రెస్ పార్టీలో**




హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు తాను అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత నుండి నియోజకవర్గంలో పర్యటన చేస్తూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారు. కానీ కార్యకర్తల్లో పూర్తిస్థాయిలో ఆత్మస్థైర్యాన్ని నింపే పరిస్థితిలో ప్రణవ్ బాబు లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. అధికార పార్టీ కావడంతో ఎక్కువమంది టికెట్ల కోసం ఆశించడం సహజం. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో పాతకాలం నుండి ఉంటున్న నాయకులకు ఇటీవల చేరిన నాయకులకు మధ్య చిన్న చిన్న వైరుధ్యాలు కనపడు తున్నాయి. ఇంతే కాకుండా గతంలో హుజురాబాద్ ఇన్చార్జిగా ఉన్న ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ వర్గం నియోజకవర్గంలో బలంగా తయారు అవుతుంది. ప్రజల్లో బలం ఉన్నప్పటికీ తమ వర్గానికి చెందిన నాయకులకు ప్రణవ్ బాబు టిక్కెట్లు ఇచ్చే అవకాశం లేదని అందుకే పార్టీని పట్టుకొని ఇంతకాలం ఉన్న టికెట్లు రాకపోతే తమ పరిస్థితి ఏమిటని బల్మూరి అనుచరులు మదన పడుతున్నారు. ప్రణవ్ బాబు వ్యవహార శైలి పట్ల పలువురు బల్మూరి వర్గం నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమకు టిక్కెట్లు రాకపోతే మాత్రం రెబెల్ గా నిలుచునే అవకాశాలు ఉన్నట్లు పలువురు బల్మూరి వర్గం నాయకులు అంటున్నారు. ప్రణవ్ బాబు మాత్రం కార్యకర్తలతో సమావేశాలు పెడుతూ అందరినీ కలుపుకొని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేలా కృషి చేస్తారని, నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల లో ఉన్న నాయకుల బలాబలాలు ఆయనకు తెలుసని ఎవరికి టికెట్ ఇస్తే గెలుస్తారో శాస్త్రీయంగా పరిశీలిస్తారని, పార్టీని నమ్ముకున్న వారికి ప్రణవ్ బాబు చేయడని ప్రణవ్ బాబుకు చెందిన పలువురు నాయకులు డంకా బజాయించి చెప్తున్నారు.

**- బిజెపి పార్టీలో...**




సిద్ధాంతాలు కలిగిన పార్టీలో ఇటీవల జరుగుతున్న పరిణామాలు కొంత బాధ కలిగిస్తున్నాయని కరుడుగట్టిన కాషాయవాదులు అంటున్నారు. పార్టీలో మొదటి నుంచి వ్యక్తులకు ప్రాధాన్యత ఉండదని పార్టీకి ఉంటుందని వారు అంటున్నారు. కానీ హుజురాబాద్ నియోజకవర్గం లో ఈటెల రాజేందర్ చేరకముందు బిజెపికి 3,000 ఓట్లు మాత్రమే పోలయ్యేవి. ఈటెలతో పాటు ఆయన అనుచర గణం పార్టీలో చేరడంతో ఉప ఎన్నికల్లో బిజెపి మొదటిసారి విజయం సాధించడం జరిగింది. తర్వాత జరుగుతున్న పరిణామాల్లో కేంద్రమంత్రి బండి సంజయ్‌కి, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్‌కు చెందిన నాయకుల మధ్య కోల్డ్ వార్ నడుస్తుంది కాగా ఇటీవల హుజురాబాద్ లో జరిగిన సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో అది బహిర్గతమైంది చివరికి ఈటెల వర్గం నాయకులు రాజీనామాలు చేయడం వాహనాల్లో ఈటెల రాజేందర్ నివాసం షామీర్పేటకు తరలి వెళ్లడం అక్కడ ఈటెల రాజేందర్ బండి సంజయ్ పై పరుష పదజాలంతో దూషించడం జరిగిపోయాయి. ఇంతకాలం లోలోపల ఉన్న వర్గ పోరు బహిర్గతం అయింది. అధిష్టానం హుజురాబాద్లో నెలకొన్న ఇంటిపోరును ఎలా పరిష్కరిస్తుందో కాషాయ నాయకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఏమైనా స్థానిక సంస్థల ఎన్నికల పట్ల వివిధ పార్టీలో నెలకొన్న పరిస్థితులు ఆయా పార్టీల నాయకులను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయని చెప్పవచ్చు.

**- బిఆర్ఎస్ పార్టీలో...**

హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాటే చెల్లుబాటు అవుతుంది. పార్టీలో వర్గాలు లేనప్పటికీ సీనియర్లు , జూనియర్ల నాయకుల మధ్య మాత్రం కొంత అభిప్రాయ భేదాలు ఉన్నట్లు తెలుస్తుంది. అధికారం కోల్పోయినప్పటికీ, కొంతమంది నాయకులు ఇతర పార్టీలకు వెళ్లినప్పటికీ ఉన్న నాయకులు మాత్రం కౌశిక్ రెడ్డి మాటకు కట్టుబడే వాళ్లే ఉన్నారు. బిఆర్ఎస్‌కు అధికారం లేకపోవడం, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఎక్కువగా హైదరాబాదులో ఉండడం కొంత స్తబ్దంగా ఉన్నట్లు నాయకులు చెప్తున్నారు. ఎమ్మెల్యే పాడీ కౌశిక్ రెడ్డి నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి తన అభ్యర్థులను గెలిపించుకుంటానని వారికి భరోసానిస్తున్నారు.




## నూతన రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

### - జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సమీక్ష

### - జిల్లా నుండి పాల్గొన్న మంత్రి అడ్లూరి కలెక్టర్ బి సత్య ప్రసాద్

సూర్య జగిత్యాల ప్రతినిధి

నూతన రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం వానాకాలం సాగు, భారీ వర్షాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, రేషన్ కార్డుల పంపిణీ వంటి పలు అంశాల పై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి , వాకాటి శ్రీహరి, సీతక్క, శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు లతో కలిసి హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యవసాయ సాగు పనులు సజావుగా జరిగేందుకు అవసరమైన ఎరువులు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచడం, నీటిపారుదల శాఖ ద్వారా రైతులకు సాగునీరు విడుదల పై కలెక్టర్ దృష్టి సారించాలని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండాలని అన్నారు. విత్తనాల, ఎరువులు అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు. రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తంగా ఉంటూ సబ్సిడీ ఎరువులు దారి మళ్ళించకుండా చూడాలని




అన్నారు.వ్యవసాయ అవసరాలకు కాకుండా ఇతర అంశాలకు యూరియా వినియోగిస్తే కఠినంగా వ్యవహరించాలని క్రిమినల్ కేసుల నమోదు చేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. ఎరువుల అంశంలో ఫిర్యాదులను నమోదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ జిల్లాలలో ప్రచారం చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరెట్ నుండి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అడిషనల్ కలెక్టర్ బి. ఎస్ లత, ఆర్డీవో మధు సుధన్, జిల్లా ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ ఆర్థిక సంఘ ఆధ్వర్యంలో వన భోజనాలు

సూర్య కోరుట్ల రూరల్

మండలంలోని గుములాపూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో బ్రాహ్మణ ఆర్థిక సంఘ ఆధ్వ ర్యంలో ఆవరణలో ఆశాఢ మాసని పురస్కరించుకొని వన భోజనాలుఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం నిర్వహించే ప్రతిభా పురస్కారాలలో భాగంగా పదవ, ఇంటర్ మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన పాలెపు కార్తికేయ, సహస్ర, సలక్షణ, సౌఖ్య, సుశాంత్, శ్రీవర్షిణి, శ్రీనిధి, హాసిని, శ్రీనుత లకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. అదేవిదంగా ఇటీవల ఉపాధ్యా యునిగా పదవీ విరమణ చేసిన చిలుక మర్రి శ్రీనివాస్ ఆచార్యులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్థిక సంఘ అధ్యక్షులు పాలెపు రామ కృష్ణ శర్మ మాట్లాడుతూ సంఘ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలనుండి అనేక కార్యక్ర మాలు చేపడుతున్నామని ఇక ముందు కూడా విద్యార్థుల ప్రతిభను చాటే కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ చైర్మన్ బ్రహ్మన్న గారి శంకర్ శర్మ, గౌరవ అధ్యక్షులు సేనాపతి ప్రవీణ్ ఆచార్య, ప్రధాన కార్యదర్శి నితిన్ కుమార్, కోశధికారి స్వరాజ్ కిషన్ శర్మ, రమేష్ శర్మ, అరుణ్ శర్మ, ఫణింద్ర శర్మ మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

**NOTICE**
**IN THE COURT OF THE HON'BLE IST ADDL. DISTRICT JUDGE (MACT) AT JAGITYAL**
**O.P.No.146 of 2024**

Between:-
**Mohammed Younus**
...Petitioner

AND

**Chaudaram Rakesh & 2 Others**
...Respondents.

To,

Respondent No.2

**Bathini Sujatha W/o. Srinivas, Age. Major, Occupation: Owner of Dzire VDI Car bearing No.AP-15-BA-3669, R/o. H.No.2-30/4, Tadoor Village, Thangallapalli mandal, Rajanna Sircilla district.**

Take notice that the above named Petitioner/s filed a Petition U/Sec. 166 (1) (a) of M.V. Act. claiming compensation against you & others, several times notices were sent to you and you are purposefully avoiding the service of notices, therefore hereby intimating you that the above case was posted to **05-08-2025** for your appearance and filling counter etc., as such you are required to attend on **05-08-2025 at 10.30 A.M.,** before the above court personally or through advocate, otherwise the matter will be decided exparte.

**// BY ORDER OF THE COURT //**
**BODLA SRINIVAS**
**BODLA GEETHARANI**
**ADVOCATES**
**#2-9-36, 'Geethasrinivasam**
**Mukaraampura, Karimnagar**
**Cell: 9440082034**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## కార్యకర్తలే పార్టీకి బలం

సూర్య, ఎల్లారెడ్డిపేట

కార్యకర్తలే పార్టీకి బలమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి అధ్యక్షతన సోమవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికలలో కార్యకర్తలు సర్పంచులుగా ఎంపీటీసీలుగా జడ్పిటిసిలుగా, ఎంపీపీలుగా గెలుపొందాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో ఇప్పటి నుంచే ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలన్నారు. ప్రభుత్వం అధికారంలో ఉండి మహిళలకు వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంకులు, సూపర్ మార్కెట్లు, రైస్ మిల్లులు, బస్సులు మహిళలకు కేటాయించడం జరుగుతుందన్నారు. మహిళలను అన్ని రంగాలలో కోటీశ్వరులను చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళికలను రూపొందించడం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికలను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరిని కలుపుకుని ముందుకు సాగుతూ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మేడిపల్లి దేవానంద్, జిల్లా కార్యదర్శులు గిరిధర్ రెడ్డి, కొండాపురం శ్రీనివాస్ రెడ్డి, జిల్లామైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ కే సాహెబ్, కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు సూడిద రాజేందర్, కిష్టారెడ్డి, మర్రి నారాయణరెడ్డి, చెట్పల్లి బాలయ్య, మండే శ్రీనివాస్, రవీందర్, తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచులు కదిరి శ్రీనివాస్ గౌడ్, పడగల రవీందర్, నాయకులు చెన్ని బాబు, గంట బుచ్చ గౌడ్, వెంకటేష్ మూర్తి, నందికిషన్, దండు శ్రీనివాస్, గుర్రం రాములు, మొగుళ్ళ మధు, సుధాకర్ గౌడ్, భాస్కర్ నాయక్, రాజు నాయక్, బాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

మంగళవారం 22 జూలై 2025




# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
## - ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కుల పంపిణీ

**సూర్య రుద్రంగి**

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో అర్హులైన 11 మంది లబ్దిదారులకు 4 లక్షల రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లా డుతూ రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు, మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అంది స్తున్నామని తెలిపారు. రైతులకు ఏక కాలంలో రైతు ప్రయోజనాలు కోసం 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగా మహి



ళ ప్రజలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 సిలిండర్, రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్‌గా మారిందన్నారు. వైద్యారోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి, ఇతర రాష్ట్రాలకు స్పూర్తిదాయకంగా మారిందని రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని తెలిపారు. మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వార, ఎల్ఓసిల ద్వారా ఇప్పటి వరకు 20 కొట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ చెలకల తిరుపతి, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత–మనోహర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సామ మోహన్ రెడ్డి, నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం గంగ నర్సయ్య, బైరి గంగ మల్లయ్య, గండి నారాయణ, పల్లి గంగా ధర్ మాడిశెట్టి అభిలాష్, తర్రె లింగం, పిడుగు లచ్చిరెడ్డి, కేసిరెడ్డి నర్సారెడ్డి, సూర యాదయ్య, అక్కనపల్లి శ్రీనివాస్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొ.జయశంకర్ ఆచార్య

## - న్యాప్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు

**సూర్య గంభీరావుపేట**

తెలంగాణ సిద్ధాంతకర్త ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ ఆచార్య అని న్యాప్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు అన్నారు. సోమవారం మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో విలేకరుల సమావేశంలో కొండూరు మాట్లాడారు. మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం ఏర్పాటు చాలా సంతోషకరమని అన్నారు. ఆయన విగ్ర హం కొరకు నిర్మిస్తున్న గద్దెను అధికారులు కూల్చివేయడం విచారకరమని అన్నారు. ప్రొఫె సర్ జయశంకర్ విగ్రహ ఏర్పాటుకు వివాదా స్పదం చేయడం బాధాకరమన్నారు. అన్ని పార్టీలు రాజకీయ నాయకులతో కలిసి



ప్రారంభించినప్పటికీ,నిర్మాణానికి అధికారులు కొంత సమయం ఇచ్చి ఉంటే బాగుండేదని అన్నారు. ఆ మహనీయుని కృషితోనే రాష్ట్రం ఏర్పాటు జరిగిందని అధికారులు ఉద్యోగాలు ముఖ్యమంత్రి నుండి కింది స్థాయి వరకు నాయకులు పదవులు పొందుతున్నారంటే ఆయన కృషి ఎంతో ఉందన్నారు.ఇక్కడ విగ్రహ ప్రతిష్ఠ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ కు కూడా ముందుగానే వినతి పత్రం అందించారని,కానీ అధికారులు గద్దెను కూల్చివేయడం సరికాదన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు నాయకులు వెంటనే ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ నిర్మాణ పనులు ప్రారంభించాలని, విగ్రహ ఏర్పాటుకు బిఆర్ఎస్ పార్టీ కృషి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్, పట్టణ అధ్యక్షుడు వెంకట్ యాదవ్, మండల యూత్ అధ్యక్షుడు ఎడబో యిన రత్నాకర్, నాయకులు గంధ్యాడపు రాజు, కొమిరిశెట్టి తిరుపతి, సురేందర్ రెడ్డి, గూగుల్ లింగం యాదవ్, ముచ్చర్ల మల్లేశం యాదవ్, హన్మంత్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, భూపతి సురేం దర్, దుభాసి రాజు, అగ్గతి రాజు, పిట్ల శ్రీమతి తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల పద్మశాలి సంఘం ఎగ్జిక్యూటివ్ బాడీ ఏకగ్రీవం

### - అధ్యక్షుడిగా దూడం శంకర్

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల పద్మశాలి సంఘం ఎగ్జి క్యూటివ్ బాడీ ఏకగ్రీవం అయింది. సంఘం ఎన్నికల ప్రక్రియలో భాగంగా సోమవారం నామినేషన్ల ఉపసంహరణ, పరిశీలన అనం



తరం ఎగ్జిక్యూటివ్ బాడీ ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారులు ప్రక టించారు. నామినేషన్ల పరిశీలనలో భాగంగా ప్రధాన కార్యదర్శి స్థానానికి నామినేషన్ వేసిన అభ్యర్థి గజ్జెల్లి సత్యనారాయణ నామినేషన్ తిరస్కరించి నట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. నామినేషన్ సందర్భంగా ఓటర్ లిస్ట్ కు సంబంధించిన రిసిప్ట్ జత చేయకపోవడంతో ఎన్నికల నియమావళి మేరకు నామినేషన్ తిరస్కరించినట్లు వెల్లడించారు.సిరిసిల్ల పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా దూడం శంకర్, ఉపాధ్య క్షులుగా గాజుల బాలయ్య, మోర రవి, ప్రధాన కార్యదర్శిగా మండల సత్యం, కోశాధికారిగా యేళ్లే శ్రీనివాస్,సహాయ కార్యదర్శిగా కోడం శ్రీనివాస్‌లు ఏకగ్రీ వంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి భూపతి వెల్లడించారు. డైరెక్టర్ స్థానాలకు సంబంధించి 17,20,22,24,31 వార్డులలో ఇద్దరేసి సభ్యులు పోటీలో ఉన్నందున ఆయా స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. మిగిలిన అన్ని వార్డులలో డైరెక్టర్ స్థానాలు సైతం ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.



## మహానంది అవార్డు గ్రహీతకు ఆత్మీయ సన్మానం...

### - మల్లేశం యాదవ్‌ను సన్మానించిన న్యాప్స్ కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన బొంగు మల్లేశం యాదవ్ ను న్యాప్స్ కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి సోమవారం ఘనంగా శాలువాలతో సన్మానించారు. మల్లేశం యాదవ్ ఇటీవల తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో మహానంది అవార్డు సొంతం చేసుకున్నాడు.



దీంతో నాయకులు ఆయ నను శాలువాతో ఘనంగా సత్కరించారు.వీరివెంట సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణ రావు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్, నాయకులు వెంకట్ యాదవ్, లక్ష్మణ్, కమ లాకర్ రెడ్డి, గంధ్యాడపు రాజు, రత్నాకర్, సురేందర్ రెడ్డి, లింగం యాదవ్, మల్లేశం యాదవ్,శేఖర్ గౌడ్, హన్మాంతరెడ్డి, శ్రీమతి,నాయకులు ఉన్నారు.

## పాఠశాల ప్రాంగణంలో పారిశుద్ధ్య లోపం

### - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలు

**సూర్య,ముస్తాబాద్**



మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాల ప్రాంగణంలో అపరిశుభ్రత నెలకొంది. మూత్రశాలలు అపరిశు భ్రంగా ఉండడంతో విద్యార్థులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. పాఠ శాల ఆవరణంలో పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో విషకీటకాల సంచారంతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా విద్యాశాఖ అధి కారులు మొద్దు నిద్ర విడి పాఠశాలతో పాటు ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరుతున్నారు.

## శ్రీ క్రిష్ణ కురుమ యాదవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక...

**సూర్య బోయినపల్లి**



మండలంలోని విలాసాగర్ గ్రామ శ్రీ క్రిష్ణ కురుమ యాదవ సంఘం సోమ వారం సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా పోలే మల్లేశం,ఉపాధ్యక్షుడిగా మ్యాకల నర్సయ్య, క్యాషియర్ ఏనుగుల అనిల్ కుమార్, సంయుక్త కార్యదర్శి గోట్ల ఐలయ్య, సలహాదారు లుగా మిరుపాల కొమురయ్యని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతన కార్య వర్గం మాట్లాడుతూ కురుమ యాదవ సంఘం అభివృద్ధికి మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని సందర్భంగా వారు అన్నారు. సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

### - గ్రామ శాఖ అధ్యక్షుడు రాకేష్ గౌడ్

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు రాకేష్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. బాధితులకు న్యాత లావణ్యకు 60 వేల చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు రాకేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తుందని అన్నారు. వైద్య విద్యా రంగానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ సంతోష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవేందర్ నాయక్, గ్రామ పెద్దలు తుమ్మల రాజయ్య, కిష్ట నాయక్,రాజేందర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సత్రంలో బోరు బావికి బీజేపీ నేతల పూజలు

**సూర్య, వేములవాడ**



కేంద్రమంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ నిధులతో బ్రాహ్మణ సత్రంలో బోరు బావికి పూజలు చేశారు. ఈ బిజెపి పట్టణ శాఖ వారు బిల్డింగ్ నిర్మాణానికి బండి సంజయ్‌ని నిధులు అడగగానే ఐదు లక్షల రూపాయల మంజూరు చేసి ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా బోరింగ్ వేయించి, మోటారు బిగిస్తానని మాట ఇచ్చిన మేరకు బోరు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్‌కి పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, బ్రాహ్మణ సత్రం సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ప్రతాప రామకృష్ణ విచ్చేసి, పూజా కార్యక్రమాలు నిర్వహించి, పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సత్రం నిర్వాహకులు బిజెపి పట్టణ శాఖ కార్యకర్తలు, నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

జగిత్యాల

మంగళవారం 22 జూలై 2025



## సీఎం సహాయ నిధి పేద ప్రజల వరం...

### - రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య పెగడపల్లి**

ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజల వరంగా మారిందని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం 41 మంది లబ్ధిదారులకు, 11 లక్షల 9 వేల రూపా



యల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి లక్ష్మణ్



కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజల పాలిట వరంగా మారిందని, నిరుపేద ప్రజల ఆరోగ్య ఖర్చులకు ఈ సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికి సీఎం సహాయనిధి ఉపయోగపడుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని మంత్రి తెలిపారు. అనంతరం మద్దులపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు అనిల్ గౌడ్ తల్లి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని మంత్రి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, నందగిరి ఫాక్స్ చైర్మన్ కర్ర భాస్కర్ రెడ్డి, తహసిల్దార్ బి రవీందర్ ఆర్ ఐ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఓగరల శ్రీనివాస్, సంధి మల్లారెడ్డి, కడారి తిరుపతి, పూసాల తిరుపతి, సింగ సాని స్వామి, చెట్ల కిషన్, తాటిపర్తి ప్రభాకర్ రెడ్డి, బండారి శ్రీనివాస్, మద్దెల సుధీర్, ఈకొండ మహేందర్, సుంకే దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల అభివృద్ధికి సహకరిస్తా... పేరు నిల నిలపెడదాం...

### - ఎమ్మెల్సీ ఎల్ రమణ

### - ఎస్ కే ఎన్ ఆర్ కళాశాల తొలి ప్రిన్సిపల్ జన్మదిన వేడుకలు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల శ్రీ కాసుగంటి నారాయణ రావు డిగ్రీ కళాశాల 60 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా కళాశాల అభివృద్ధి కోసం తన వంతుగా సంపూర్ణ సహకారాన్ని అందిస్తానని కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ అన్నారు. కళాశాల వ్యవస్థాపకులు తొలి ప్రిన్సిపాల్ కొండలరావు 94వ జన్మదిన వేడుకలు సోమవారం అమీర్ పేట్ లోని సిస్టర్ నివేదిత స్కూల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ వేడుకలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ,మాజీ మంత్రులు రాజేశం గౌడ్, సుద్దాల దేవయ్య, కళాశాల భూదాత కాసుగంటి నారాయణ రావు మనుమడు, న్యాయవాది కాసుగంటి లక్ష్మణ్ కుమార్, శాతవాహన యూనివర్సిటీ పూర్వ వైస్ ఛాన్సలర్ వీరారెడ్డి, ప్రస్తుత కళాశాల ప్రిన్సిపాల్ డా.అశోక్, పూర్వ విద్యార్థులు సిరిసిల్ల శ్రీనివాస్, ఎస్వీసుబ్రహ్మణ్యం, సిహెచ్ వి.ప్రభాకర్



రావు తదితరులు పాల్గొని, కళాశాల వ్యవస్థాపకులు తొలి ప్రిన్సిపాల్‌ను ఘన సన్మానం నిర్వహించి, విద్యారంగానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, జగిత్యాల డిగ్రీ కళాశాల ప్రారంభమై 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ఈ సంస్థను యూనివర్సిటీగా లేదా స్కిల్ ఇండియా సెంటర్‌గా అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాలానుగుణంగా విద్యా రంగంలో విద్యార్థులకు మరింత ప్రగతిశీలమైన అవకాశాలు కల్పించే దిశగా ఈ నిర్ణయం ఎంతో మేలు చేస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూ కళాశాల పూర్వ విద్యార్థిగా కళాశాల అభివృద్ధికి తమవంతుగా సహకరిస్తామని, విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేవిధంగా,స్కిల్ సెంటర్ ఏర్పాటుకు ముఖ్యమంత్రికి, ప్రధాన మంత్రికి విన్నవిస్తామన్నారు. ఈ వేడుకలు ఆనందోత్సాహాలతో సాగిపోయిన వేళ, కొండలరావు జీవితం,వారి సేవలు అందరికీ ప్రేరణగా నిలుస్తున్నాయని పాల్గొన్న ప్రతి ఒక్కరూ భావోద్వేగంతో తెలిపారు. కళాశాల అభివృద్ధికి, 60 వసంతాలను వైభవంగా నిర్వహించడానికి అవసరమైనా అన్ని ఏర్పాట్లను అందరి సహకారంతో చేయడానికి తనవంతుగా పూర్తి స్థాయిలో సహకారం అందించి, జగిత్యాల శ్రీ కాసుగంటి నారాయణ రావు కళాశాల పేరు నిలబెడతామన్నారు. కళాశాలకు 32 ఎలారాలకు పైగా భూమిని దానం చేసిన కాసుగంటి నారాయణ రావు విగ్రహాన్ని నెలకొల్పాలన్నారు. ఆయన కుటుంబాన్ని గౌరవించడం కళాశాల విద్యార్థుల బాధ్యత అన్నారు.

## అతిథి అధ్యాపకులకై దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్.కే.ఎన్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికిగాను వివిధ సబ్జెక్టులు బోధించుటకు అతిథి అధ్యాపకులకై అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అరిగేల అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. కామర్స్-1, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్-1, ఇంగ్లీష్-2, చరిత్ర-1, గణిత శాస్త్రము-1, భౌతిక శాస్త్రము-1, రాజనీతి శాస్త్రము-1, తెలుగు-2 బోధించుటకు అతిథి అధ్యాపకల అవసరం కలదని పేర్కొన్నారు. ఇందుకుగాను సంబంధిత సబ్జెక్టులలో పీజీలో 55% మార్కులు ఎస్సీ ఎస్టీలకు 50 శాతం మార్కులు కలిగి ఉండాలన్నారు. పీహెచ్డీ/ నెట్/సెట్ కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు. బోధన అనుభవం సర్టిఫికెట్ గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. అర్హులైన అభ్యర్థులు జూలై 22-24 తేదీలలో ఉదయం 10 నుండి సాయంత్రం 4 గంటల వరకు కళాశాల పని దినములలో తమ దరఖాస్తులను సంబంధిత సర్టిఫికెట్స్ జిరాక్స్‌తో పాటు ఎస్.కే.ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమర్పించాలని తెలిపారు. జూలై 25 వ తేదీన, శుక్రవారం రోజు ఎస్.కే.ఎన్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించబడునని తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌తో పాటు హాజరుకావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు అకాడమిక్ కోఆర్డినేటర్ జి.సాయి మధుకర్ 8121513671, కే.సురేందర్ 9182629763 సంప్రదించగలరని పేర్కొన్నారు.

## బ్రాహ్మణ అర్చక సంఘం ఆధ్వర్యంలో వన భోజనాలు

**సూర్య కోరుట్ల టౌన్**

కోరుట్ల బ్రాహ్మణ అర్చక సంఘం ఆధ్వర్యంలో సమీపం లోని గుమ్లాపూర్ వెంకటేశ్వర స్వామి



దేవాలయ ఆవరణలో ఆశాఢమాస సందర్భంగా వన భోజనాలు ఏర్పాటు చేసి ఘనంగా జరుపుకున్నారు.ప్రతి సంవత్సరం నిర్వహించే ప్రతిభా పురస్కారాలలో భాగంగా పదవ,ఇంటర్ లో అత్యధిక మార్కులు సాధించిన పాలేపు కార్తికేయ,సహస్ర,సలక్షణ,సౌఖ్య,సుశాంత్,శ్రీవర్షిణి, శ్రీనిధి,హాసిని, శ్రీనుతలకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు.అదేవిధంగా ఇటీవల ఉపాధ్యాయునిగా పదవీ విరమణ చేసిన చిలుకమర్రి శ్రీనివాస్ ఆచార్యులను సన్మానించారు.ఈ సందర్భంగా అర్చక సంఘం అధ్యక్షులు పాలెపు రామకృష్ణ శర్మ మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాల నుండి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని ఇక ముందు కూడా విద్యార్థుల ప్రతిభను చాటే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం చైర్మన్ బ్రహ్మన్న గారి శంకర్ శర్మ,గౌరవ అధ్యక్షులు సేనాపతి ప్రవీణ్ ఆచార్య,ప్రధాన కార్యదర్శి నితిన్ కుమార్,కోశాధికారి స్వరాజ్,కిషన్ శర్మ,రమేష్ శర్మ,అరుణ్ శర్మ,ఫణీంద్ర శర్మ మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డిఎం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఈ నెల 22 మంగళవారం ఉదయం 11.00 గంటల నుండి 12.00గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ కల్పన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున జగిత్యాల ప్రయాణికులు ఇట్టి అవకాశం సద్విని యోగం చేసుకోవాలన్నారు. 9959225925 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

## మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహనలో భాగంగా యువతకు వాలీబాల్ టోర్నమెంట్

**సూర్య మేడిపల్లి**



మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సోమవారం రోజు మేడిపల్లి ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంటును నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో మండలంలోని నాలుగు గ్రామాల జట్లు పాల్గొనగా వల్లంపల్లి గ్రామ టీం గెలుపొందింది. ఈ సందర్భంగా ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు బానిస కాకూడదని హితవు పలికారు. క్రీడలతో యువత మానసిక శారీరక దారుఢ్యాన్ని పొందవచ్చు అని అన్నారు. గెలుపొందిన వల్లంపల్లి గ్రామ టీంను సర్కిల్ లెవెల్ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు పంపుతామని తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల అర్బన్ మండలం మోతె గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కృష్ణ చైతన్య, హౌసింగ్ ఎఈ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజేందర్, గంగాధర్, మాజీ ప్రజాప్రతినిధులు రాజేశ్వర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, వెంకటేష్,చంద్రమౌళి, భగవంతం, మధర్, లబ్ధిదారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు సంబరంగా మెహందీ కార్యక్రమం

**సూర్య కోరుట్ల టౌన్**



పట్టణంలోని బస్టాండ్ రోడ్‌లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానములో ఆషాఢ మాసం సందర్భంగా మహిళలు మెహందీ కార్యక్రమం ఘనంగా నిర్వహించుకున్నారు.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఒకరికి ఒకరు చేతులకు గోరింటాకు పెట్టుకొని సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో గుంటుక వందన,అన్నం మాలతి,గాండ్లోజి మమత,ముదిగొండ లత తదితర మహిళలు పాల్గొన్నారు.

## టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని కలిసిన బంగారు దీపక్

**సూర్య మేడిపల్లి**



తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రెసిడెంట్ గజ్జలకాంతం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా ఉమ్మడి మేడిపల్లి మండల అంబేద్కర్ యువజన సంఘం ప్రెసిడెంట్ బంగారు దీపక్ సోమవారం రోజు మర్యాదపూర్వకంగా గజ్జలకాంతమును కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించాడు. ఈ సందర్భంగా రానున్న రోజులలో గజ్జల కాంతం చట్టసభలలో అడుగుపెట్టి యావత్ దళిత బహుజన జాతులకు అండగా నిలవాలని కోరాడు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# పెద్దపల్లి

మంగళవారం 22 జూలై 2025



# 23న విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి

### - వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ పిలుపు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

విద్యా సంస్థలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ,ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు, జూనియర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లెల ప్రశాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని,పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, వెంటనే విడుదల చేయాలని,




గురుకులాలకు స్వంత భవనాలు నిర్మించాలని. మెస్ కాస్మోటిక్ ఛార్జీలను పెంచాలని,విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలని, ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని.బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలని, ప్రైవేట్,కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, విద్యార్థులకు ఆర్టీసీ లో ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలని, నూతన జాతీయ విద్య విధానం( NEP 2020) తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి విద్యారంగ సమస్యను పరిష్కరించాలని 23న తలపెట్టిన విద్యాసంస్థల బంద్ ను పెద్దపెల్లి జిల్లాలో విజయవంతం చేయవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్నకొండ సాయి ఆజాద్,, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, గోడిసెల ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## త్రివర్ణాన్ని గౌరవిస్తూ దేశాన్ని ప్రేమిద్దాం

### -లయన్స్ క్లబ్ డైరెక్టర్, ప్రకృతి వైద్య నిపుణురాలు డా.శరణ్య యాదవ్

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం సెంటినరీ కాలనీ లో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ వారి ఆధ్వర్యంలో జాతీయ జెండా దత్తత దినోత్సవాన్ని జరుపు కోవడం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ డైరెక్టర్ ,ప్రకృతి వైద్య నిపుణు రాలు డాక్టర్ శరణ్య యాదవ్ మాట్లాడుతూ మన త్రివర్ణ పతాకం యొక్క ప్రాముఖ్యతను మరియు చరిత్రను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. 1947 జూలై 22న మన రాజ్యాంగ సభ త్రివర్ణ పతాకాన్ని భారతదేశ జాతీయ జెండాగా స్వీకరించిన సందర్భంగా మనం జాతీయ జెండా దత్తత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అలాగే మన దేశానికి స్వాతంత్రం సిద్ధించిన కొద్ది రోజుల ముందు, 1947 జూలై 22న మన రాజ్యాంగ సభ త్రివర్ణ పతాకాన్ని మన జాతీయ జెండాగా స్వీకరించడం జరిగింది. మన పతాకం మన దేశ ఐక్యతకు, స్వాతంత్ర్యానికి, గర్వానికి చిహ్నంగా నిలుస్తుందన్నారు. త్రివర్ణ పతాకం లోని కాషాయం రంగు త్యాగాన్ని, ధైర్యాన్ని సూచిస్తుంది,తెలుపు రంగు స్వచ్ఛత, శాంతి, సత్యాన్ని సూచిస్తు ఒదన్నారు. ఆకుపచ్చ రంగు శ్రేయస్సు, ఉత్సాహం, వ్యవసాయాన్ని సూచిస్తుందని, అశోక చక్రం ధర్మం యొక్క చిహ్నం మరియు అభివృద్ధికి సంకేతంగా రూపొందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఎం పటి శేషి కుమార్, ఇజ్జగిరి శంకర్, గుండం సురేష్, జ్యోతి, ఎంపటి సౌజన్య, సాక్షర, బుడిగె గౌతమి, అష్టకళ పల్లవి, ఇజ్జగిరి లక్ష్మి, పాల్గొన్నారు.

## కస్తూర్బాలో ఇంటర్ కోర్సులకు దరఖాస్తు చేసుకోండి

### -స్పాట్ అడ్మిషన్ లకు అవకాశం

### -స్పెషల్ ఆఫీసర్ పి.మంజుల

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని పన్నూరు గ్రామంలోని కస్తూ ర్బా గాంధీ విద్యాలయంలో ఇంటర్మీడియట్ సీట్ల కు దరఖాస్తు చేసుకోవాలని ఉన్నాయని స్పెషల్ ఆఫీసర్ పి.మంజుల తెలిపారు. కంప్యూటర్ సైన్స్ లో 40 సీట్లు మంజూరు కాగా 25 సీట్లు ఖాళీ ఉన్నా యని, ఎంపీసీలో 40 సీట్లకు 10 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆమె తెలిపా రు. ఈ సీట్లకు స్థానిక విద్యార్థినీలు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. స్పాట్ అడ్మిషన్ లకు అవకాశం ఉంటుందని తెలిపారు.

## దూళికట్టలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సూర్య, ఎలిగేడు**



ధూళికట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 1994-95 లో విద్యానభ్యసించిన 10 వ తరగతి పూర్తయిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి యొక్క గురువులను ఘనంగా సన్మానించి స్కూల్లో చదువుకున్న రోజుల్లో మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో రిటైడ్ ఎం ఈ వో మధుసూదన్ రావు,శంకరయ్య, సత్యనారాయణ,కాంపల్లి దేవయ్య,రాజయ్య,మనోహర్ రెడ్డి, శ్రీనివాస్,ప్రేమ్ సాగర్, లక్ష్మీనారాయణ,దత్తాత్రేయ, పూర్వ విద్యార్థులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, లాలయ్య గౌడ్,ఎం.రమేష్ కుమారస్వామి, శ్రీనివాసరావు,సత్యనారాయణరావు, శ్రీనివాస్,సతీష్ గౌడ్,సంపత్, జ్యోతిర్మయి, తిరుపతమ్మ, మంజుల, మాలతి గ్రామస్థులు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగరేణి రిటైర్డ్ అధికారుల సమ్మేళనం



**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి ప్రాంతంలో పనిచేసి రిటైర్డ్ అయిన అధికారుల సమ్మేళనం జరిగింది. విజయవాడ, చుట్టుపక్కల నివసిస్తున్న సింగరేణి రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్‌లు మంగళగిరిలోని మిడ్ వ్యాలీ సిటీ క్లబ్ హౌస్‌లో సమావేశం నిర్వహించుకున్నారు. దాదాపు 55 మంది అధికారులు పాల్గొన్నారు. రిటైర్డ్ డైరెక్టర్(ఈఅండ్ఎం) రమేష్ బాబు, జనరల్ మేనేజర్లు, మైనింగ్, పర్సనల్, చాలా మంది సీనియర్ అధికారులు హాజరయ్యారు. చీఫ్ ఆఫ్ ట్రాన్స్‌పోర్ట్ 2021 డిసెంబర్‌లో పదవీ విరమణ చేసిన 84 యేళ్ళ వై.రామమోహన్ రావు హాజరయ్యారు. ఈ సమావేశం పట్ల ప్రతి ఒక్కరూ చాలా సంతోషం వెళ్లబుచ్చారు. సింగరేణి జీవితాన్ని గుర్తు చేసుకున్నారు. ఒక సాధారణ ప్రదేశంలో పాత స్నేహితులను కలవడం చాలా భావోద్వేగానికి గురైందని వారు పేర్కొన్నారు.

## ఆర్ఎస్ కె ఆపన్నహస్తం ఆధ్వర్యంలో బోనాల పండుగ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో ఆర్ ఎస్ కె ఆపన్న హస్తం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. ఆర్ఎస్ కె నిర్వాహకులు రేండ్ల శారదకుమారస్వామి మహిళలతో కలిసి బోనాల పండుగ జరుపుకున్నారు. గ్రామాన్ని చల్లగా చూడాలని వారు కోరారు. మహిళలతో ఊరేగింపులు జరిపారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలో పలు కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శి ంచారు. నాగేపల్లి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ పొన్నం గురవయ్య గౌడ్ ను , అనారోగ్యంతో బాధపడుతున్న ఎండి. షామి మ్ భాయ్ సతీమణి నీ, ఇటీవల కొంతమంది దాడిలో గాయపడ్డ దుద్దిళ్ల సంపత్ ను, సెంటినరీ కాలనీలో ఇటీవల శస్త్రచికిత్స చేసుకున్న చందా సింగ్ సతీమణి నీ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పర్శ ఉమాపతి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. చిట్యాల కొమురయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు.

## పిడుగుపాటుకు 30 గొర్లు మృతి

### - గొర్ల కాపరికి తృటిలో తప్పిన పెను ప్రమాదం

**సూర్య మంథని రూరల్**



మంథని మండలం సిరిపురం గ్రామ శివారులోని గోదావరి ఒడ్డు కు గొర్లు మేత మేస్తుండగా పిడుగు పేయడంతో చిల్లపల్లి గ్రామానికి చెందిన పుట్ట పోచయ్య కు చెందిన 30 గొర్లు సోమవారం పిడుగుపాటుకు మృతి చెందాయి. పిడుగు వేసే సమయంలో గొర్ల కాపరి గొర్లకు కొద్ది దూరంలో ఉండడం తో ఆయనకు పెను ప్రమాదం తప్పింది. సంఘటన జరిగిన నిమిషంపాటు కాపరి పోచయ్య కళ్ళకు బైర్లు కమ్మి పడిపోయాడు. వెంటనే తోటి కాపర్లు వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి అతన్ని హాస్పటల్ కు తరలించారు.ఈ ఆకస్మిక ప్రమాదంలో పోచయ్య కు చెందిన 30 గొర్లు మృతిచెందడంతో వారికుటుంబ సభ్యులు కన్నీరు పెట్టుకున్నారు. ప్రభుత్వ పరంగా పోచయ్య ను ఆదుకోవాలని యాదవ సంఘం నాయకులు, గ్రామస్తులు కోరారు.

## చెత్త అమ్మారు...జిపి కి రూ.3363.00 జమా చేశారు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలో ఇంటి ఇంటి నుండి సేకరించిన ప్లాస్టిక్ వస్తువులను అమ్మారు. పంచాయతీ సెక్రటరీ సతీష్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది ప్లాస్టిక్ ను జమా చేశారు. వీటిని భూలక్ష్మి ప్లాస్టిక్ అండ్ ఐరన్ షాప్ లో అమ్మారు. దీనికి గాను రూ.3363.00 రావడం జరిగింది. ఈ నిధులను గ్రామ పంచాయతీ అకౌంట్లో జమా చేశారు. ప్లాస్టిక్ జమా చేసి నిధులు సమీకరించిన పంచాయతీ కార్యదర్శి సతీష్ ని, సిబ్బందిని డిపిఓ వీరబుచ్చయ్య, మంథని డిఎల్ పిఓ కొమ్మెర సతీష్, ఎంపీవో దేవరకొండ ఉమేష్ లు అభినందించారు.

# బిసిల చలో ఢిల్లీ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం బిసి సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిసిల చలో ఢిల్లీ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ మాట్లాడుతూ మన దేశ జనాభాలో సగానికి 72% పైగా ఉన్న బీసీలకు పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో 50% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23, 24 తేదీలలో "చలో ఢిల్లీ" పేరిట ఓబీసీ జాతీయస్థాయి సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బీసీ న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షులు కూర్మాచలం ఉమా మహేష్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్, బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనుమల్ల సంజయ్ సామ్రాట్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బిసి సంక్షేమ సంఘం జగిత్యాల మండలాధ్యక్షుడు గుంటి గంగారాం, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బిసి సంక్షేమ సంఘం జగిత్యాల మండలాధ్యక్షుడు బందెల మల్లయ్య, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్**



కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు సోమవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు, స్థానిక సంస్థల ఎన్నికల ప్రణాళికలపై ముఖ్యమంత్రితో విస్తృతంగా చర్చించారు.రాజేందర్ రావు మాట్లాడుతూ, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు సాగుతున్నాయని, అయితే మరిన్ని పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయాలని కోరినట్టు తెలిపారు. ముఖ్యంగా ఎంపీటీసీలు, జడ్పీటీసీ స్థానాలపై విజయాన్ని సాధించేందుకు చేపడుతున్న వ్యూహాలను, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌ను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడానికి రూపొందించిన ప్రణాళికలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు.ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజేంద్ర రావు అభిప్రాయాలను ప్రశంసిస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాన్ని సాధించేందుకు పార్టీ శ్రేణులంతా సమర్థవంతంగా పనిచేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు.

## జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**సూర్య వీణవంక**




మారిన ఆహారపు అలవాట్లతోనే అనారోగ్యాలు,రసాయన ఎరువులతో పండించిన పంటలు విచ్చలవిడిగా క్రిమిసంహారక మందుల వాడకం పెరిగిపోయిన ఈ తరుణంలో కనీసం స్వచ్ఛమైన గాలి, నీరు కూడా లభించడం దుర్భలమైపోయిందని కార్తికేయ ఆసుపత్రి వైద్యులు ముక్క శరత్ బాబు, ముక్క మౌనికలు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం వీణవంక మండలం వల్భాపూర్ గ్రామంలో జనవికాస ఆధ్వర్యంలో శ్రీ కార్తికేయ ఆసుపత్రి సౌజన్యంతో మెగా వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ మారిన ఆహార అలవాట్లతో పాటు శారీరక శ్రమ చేయక పోవడం వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, ప్రతి ఒక్కరూ ప్రతినిత్యం యోగ, ఎక్సర్ సైజులు విధిగా చేయడం అలవర్చుకోవాలని కోరారు. ప్రతి జబ్బుకు మందుల పైనే ఆధారపడకుండా సహజసిద్ధంగా తగ్గించుకోవడానికి ప్రయత్నాలు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ కుటుంబ సభ్యుల ఆరోగ్యాలు మహిళల చేతుల్లో ఉంటాయని, మహిళలు చైతన్యవంతులై సాత్వికాహారం వండడం అలవర్చుకుంటే ఆరోగ్యకరమైన సమాజం ఆవిర్భవిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బాలవికాస సంస్థ ఉచితంగా పంపిణి చేసిన కూరగాయల విత్తనాలతో ప్రకృతి సేద్యం చేసి లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కో ఆర్డినేటర్ స్వాతి, శ్రీ కార్తికేయ హాస్పిటల్ స్టాఫ్ రాము, రమేష్, అలేఖ్య, శృతి, వల్భాపూర్ గ్రామ కారోబార్ తాళ్లపల్లి శేఖర్, ఆర్ఐ రవి, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా మల్లిఖార్జున ఖర్గే జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్**



అఖిల భారత కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.నగరంలోని ఇందిరా చౌక్ వద్ద నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా రెండు సార్లు ఎంపిగా గెలవడమే కాకుండా నిబద్ధతకు నిలువుటద్దంగా కాంగ్రెస్ పార్టీ ఎటువంటి ఆటుపోట్లు ఎదుర్కొన్నా విడిచి పెట్టకుండా పార్టీ పటిష్టతకు నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు ఖర్గే అని నరేందర్ రెడ్డి కొనియాడారు.కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయడమే లక్ష్యంగా ఖర్గే పని చేస్తున్నారని నరేందర్ రెడ్డి అన్నారు.ఖర్గే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎండి తాజ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,సమద్ నవాబ్,కర్ర రాజశేఖర్,జీడి రమేష్, దండి రవీందర్,దన్న సింగ్,నిహాల్ అహ్మద్, వంగల విద్యాసాగర్,షబానా మహమ్మద్, నెల్లి నరేష్,ముల్కల కవిత,చింతల కిషన్ నాగుల సతీష్, గంగుల దిలీప్,కాంపెల్లి కీర్తి కుమార్,కొట్టె ప్రభాకర్,మాసూమ్ ఖాన్,ఖలీల్, ఆస్తాపురం తిరుమల, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## యుప్ టివి అధినేత దాతృత్వం

**సూర్య వీణవంక**



వీణవంక మండలం కనపర్తి గ్రామంలో శ్రీ ఆంజనేయ దేవాలయంకు యుప్ టివి అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి భారీ విరాళం రూ. 1,01,116 (ఒక లక్ష వెయ్యి నూట పదహారు రూపాయలు) అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొరకు ఆలయ కమిటి సభ్యులు, కనపర్తి గ్రామ ప్రజలందరూ కలిసి పాడి ఉదయ్ నందన్ రెడ్డిని మా గ్రామంలో నూతనంగా ఆంజనేయ స్వామి దేవాలయంను నిర్మిస్తునందున దేవాలయ నిర్మాణం కోసం మీ వంతు ఆర్థిక సహాయంగా (విరాళంగా) అందజేయాలని కోరగా తక్షణమే స్పందించిన పాడి ఉదయ్ నందన్ రెడ్డి తన అనుచరులచే దేవాలయ నిర్మాణం కోసం రూ.1,01,116 భారీ విరాళంను ఆలయ కమిటి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కనపర్తి గ్రామ మాజీ సర్పంచ్ పర్లపెల్లి రమేష్ మాట్లాడుతూ మా గ్రామంలో నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి కాకుండా గ్రామానికి గతంలో కరోనా సమయంలో కూడా గ్రామంలో ఉన్నటువంటి నిరుపేదలకు నిత్యవసర సరుకులు అందజేశారని అన్నారు. ఆలయ కమిటి సభ్యులు, గ్రామస్తులు పాడి ఉదయ్ నందన్ రెడ్డికి, వారి కుటుంబ సభ్యులకు ఆ దేవుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ వారి ప్రత్యేక కృతజ్ఞతలు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వీణవంక మాజీ జెడ్పిటిసి దాసారపు ప్రభాకర్, దేవాలయాల కమిటి సభ్యులు పంజాల రాజు, చేతి యాదగిరి, బండారి సారయ్య, తడిగుప్పుల శ్రీనివాస్, తడి రవి, హనుమండ్ల గోపాల్ రెడ్డి, బోయిని రాజు, వెన్నంపల్లి నారాయణ, మంతెన శ్రీధర్, సమీడట్ల చిట్టి, దాసారపు లోకేష్, అశోక్, వంశీకృష్ణ, తాళ్లపెల్లి కుమారస్వామి, తోట్ల రాకేష్, కనపర్తి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాల పోచమ్మ ఊరేగింపుకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు ఆహ్వానం

**సూర్య జగిత్యాల**



శ్రీ శ్రీ ముత్యాల పోచమ్మ పలారం బండి ఊరేగింపు ఉత్సవంలో పాల్గొనాల్సిందిగా కోరుతూ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్‌కు ఆహ్వానం అందించారు. శ్రీ దుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమం ఆహ్వాన పత్రికను సేవా సమితి సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్‌ని ఆయన ఆయన నివాసంలో కలిసి అందజేసారు. ఈ కార్యక్రమంలో బాల ముకుందం తదితరులు ఉన్నారు.

## ప్రొ. జయశంకర్ విగ్రహ నిర్మాణానికి మేము వ్యతిరేకం కాదు

**సూర్య గంభీరావుపేట**

ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ నిర్మాణానికి తాము వ్యతిరేకం కాదని ముస్తాపనగర్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ వెల్లడించారు. సోమవారం ఆయన విలేకరులకు ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా భవిష్యత్తులో ఆ ప్రాంతంలో దుకాణాల సముదాయం చేపడతామని అనుకున్నామని అంతకుమించి తమకు వేరే దురుద్దేశం ఏమీ లేదన్నారు. మహనీయుడు విగ్రహ నిర్మాణంలో తమ వంతు కృషి ఉంటుందని అన్నారు. నిర్మాణం పూర్తయ్యే వరకు మా గ్రామం తరపున మేము దగ్గరుండి సహకరిస్తామన్నారు. తమపై గాని తమ గ్రామం పై గాని వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని వెల్లడించారు. జయశంకర్ విగ్రహాన్ని తాము అడ్డుకుంటున్నామని వస్తున్న ఆరోపణలకు తాము చాలా బాధపడుతున్నామన్నారు. అందుకోసమే గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడి బాధ్యతల నుండి తప్పుకోవడానికి నిర్ణయించుకున్నాని కృష్ణకాంత్ తెలిపారు

## 23న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

**సూర్య హుజురాబాద్**



ఈ నెల 23వ తేదిన బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా విద్య సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అపరిష్కృతంగా ఉన్న విద్యరంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు, రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికి విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్, ఎంఈఓ, డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. విద్యా సంస్థల పరిష్కారం కోసం 23న బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో అన్ని విద్యాసంస్థలు మూసివేసి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేలా చూడాలని ఆయన అన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యం

**- మాజీ ఎమ్మెల్యే ధర్మారావు**

**సూర్య కరీంనగర్**



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయానికి పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే ధర్మారావు పిలుపునిచ్చారు. కరీంనగర్‌లోని శుభమంగళ గార్డెన్లో బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఎన్నికల కార్యశాలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజల్లో విశ్వాసం కోల్పోయాయని, కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అన్ గ్యారెంటీలుగా మారాయని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశాయని, అభివృద్ధి పనుల బిల్లులు చెల్లించకుండా ప్రజా ప్రతినిధులను విస్మరించాయని ధ్వజమెత్తారు.గ్రామ, మండలాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతోందని, మోదీ ప్రభుత్వం సంక్షేమానికి కటుబడి ఉందని తెలిపారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా కార్యకర్తలు సమాయత్తం కావాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, బాస సత్యనారాయణ రావు, మేకల ప్రభాకర్ యాదవ్, బోయినపల్లి ప్రవీణ్ రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# నిరంకుశ పాలనపై విరుచుకుపడ్డ కవితాగ్ని దాశరథి

## - మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**సూర్య కరీంనగర్**

తెలంగాణ రచయితల సంఘం కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఫిలిం భవన్‌లో జరిగిన దాశరథి శతజయంతి సదస్సుకు కరీంనగర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అంతా ఎత్తుకు ఎదిగిన కవి దాశరథి అని ఆయన ఏ ఒక్కరి సొత్తు కాదని తెలంగాణ రాష్ట్రానికి అసలు సిసలైన సాహిత్య ఆస్తి దాశరథి అని అన్నారు. నిరంకుశ నిజాం పాలనపై విరుచుకు పడిన కవితా శతఘ్ని దాశరథి.తెలంగాణ ఆత్మగౌరవ కేతనాన్ని ఎగురవేయాల్సిన ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి కార్యక్రమాలు చేయకుండా దాశరథిని విస్మరించిందని దాశరథి శతజయంతిని ప్రభుత్వపరంగా సంవత్సరం అంతా నిర్వహిస్తూ ఉత్సవాలు చేయాలని దాశరథి పురస్కారాన్ని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. దాశరథి శతజయంతి సదస్సును ఘనంగా నిర్వహిస్తున్న సంస్థ అధ్యక్షుడు కొత్త అనిల్ కుమార్ అతని కార్యవర్గాన్ని అభినందించారు. అనిల్ స్ఫూర్తితో సాహిత్య సంస్థలు సాహితీవేత్తలు కవులు, రచయితలు మరుగున పడ్డ మన తెలంగాణ కవులను మరొక్కసారి స్మృతిలోకి తెచ్చుకొని వారి కవిత్వ వారసత్వాన్ని సమసమాజ దృక్పథాన్ని భావితరాలకు అందించాలని సూచించారు. అనంతరం దాశరథి జీవితం సాహిత్యంపై డాక్టర్ గన్నమరాజు గిరిజా మనోహర్ బాబు, దాశరథి సినిమా



సాహిత్యంపై నిజాం కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ తిరునగరి శరత్ చంద్ర విస్తృత ఉపన్యాసాలు చేశారు. అతిథులుగా హాజరైన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గండ్ర లక్ష్మణరావు, విశ్రాంత ప్రాచార్యులు అన్నాడు గజేందర్ రెడ్డి, సంస్కృత తెలుగు పండితుడు దాశరథితో బంధుత్వం ఉన్న డి రాజా రామ్మోహన్, జాతీయ సాహిత్య పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాజుల రవీందర్ మాట్లాడారు. అంతకుముందు దాశరథి సాహిత్యంపై కవితలు పద్యాలు రాసిన కవులు రచయితలను ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు శాలువాలతో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సన్మానించారు. సంస్థ అధ్యక్షుడు కొత్త అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి దొమ్మాటి శంకర్ ప్రసాద్, సంస్థ బాధ్యులు కాందూరి వెంకటేశ్వర్లు, నీలగిరి అనిత, చిందం సునీత, బొమ్మకంటి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు అండగా ఉంటా...

## - శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి

### - హుజురాబాద్‌లో ఉద్యోగాల పండుగ - మెగా జాబ్ మేళాకు భారీ స్పందన

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ నియోజకవర్గంలో ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్న నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పించి అండగా ఉంటానని హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని సిటి సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా 85 ప్రముఖ కంపెనీల హెచ్ఆర్‌లు హాజరై సుమారు 5000 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ నియామక పత్రాలను అందించారు. మెగా జాబ్ మేళాను ప్రకటించినప్పటి నుండి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులతో సమావేశమై వారందరిని సమన్వయపరుస్తూ గ్రామంలోని నిరుద్యోగ యువకులకు జాబ్ మేళా గురించి వివరించి వారితో దరఖాస్తు చేయించారు. కాగా సోమవారం మెగా జాబ్ మేళాకు భారీ సంఖ్యలో ఉద్యోగాల కోసం నిరుద్యోగ యువతి, యువకులు వారి కుటుంబ సభ్యులతో తరలివచ్చారు. ఈ మేళాలో టెక్ మహీంద్రా, అపోలో హెల్త్‌కేర్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, డాక్టర్ రెడ్డీస్, బిగ్ బాస్కెట్, అల్లోఫ్రెష్, యాక్సిస్, ఏడిబి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, టాటా ఏఐఏ, ఎల్ఐసి, ఎస్.బి.ఐ అరబిందో, విప్రో, హెటిరో, జిఎంఆర్ వంటి ప్రముఖ సంస్థలు హాజరయ్యాయి. నిరుద్యోగులు భారీ సంఖ్యలో హాజరు కావడంతో వారికి భోజన సదుపాయాలు కల్పించి సాయంత్రం నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయాలని, ఎన్నికల తర్వాత రాజకీయాల అవసరం లేదని, ఎన్నికల సమయంలో తన గెలుపు కోసం కృషి చేసిన ప్రజల కష్టాలు తీర్చడమే తన అజెండా అని అన్నారు. ఎంతో మంది నిరుద్యోగ యువతి, యువకులు నియోజకవర్గంలో ఉన్నారని, వారిలో కొంత మందికి ఉద్యోగాలు కల్పించి తనను గెలిపించినందుకు రుణం తీర్చుకునే అవకాశం రావడం అదృష్టంగా భావించానని అన్నారు. తన కోరిక మేరకు అనేక ప్రముఖ కంపెనీలు హుజురాబాద్ కు తరలివచ్చి నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు తీసుకొని వారికి ఉద్యోగాలు కల్పించడం హెచ్ఆర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, శ్రీనివాస్, మాజీ వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు రమాదేవి కుమారస్వామి, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ముక్క రమేష్, సదానందం, పాల కిషన్, మారేపల్లి సుశీల, సృజనకుమారి, మంజుల, నాయకులు ఆంజదుల్లాఖాన్, రాజేశ్వర్ రావు, తిరుపతి రెడ్డి, శంతన్ రెడ్డి, కొండ్ర నరేష్, రొశెందర్, దిల్ శ్రీనివాస్, కాసనగోని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# కళావైభవాన్ని చాటిన అల్ఫోర్స్ "నయా" సాంస్కృతిక కార్యక్రమాలు

**సూర్య కరీంనగర్**



విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల చక్కటి ప్రణాళికలను రూపొందించాలని,వాటిలో పాల్గొనేందుకు సహకారం అందించడమే కాకుండా తగిన ప్రోత్సహకాలను ఇవ్వాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వినరేందర్ రెడ్డి అన్నారు .స్థానిక దేశరాజపల్లెలోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో "నయా" పేరుతో ఏర్పాటు చేసినటువంటి కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలుర జూనియర్ కళాశాల, వావిలాలపల్లిలోని బాలికల జూనియర్ కళాశాల స్వాగత వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైనారు. ప్రారంభానికి ముందు వారు సరస్వతి మాత చిత్రపటానికి పూజ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు కళావైభవాన్ని చాటి చెప్పాలని, కళల పరిరక్షణకై సమయం కేటాయించాలని, విద్యార్థులకు తెలియపరచాలని కోరారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ప్రారంభం నాటి నుండి చక్కటి ప్రణాళికల ద్వారా వ్యూహాత్మకంగా, సంచలనాత్మక విజయాలను నమోదు చేస్తూ తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి నిర్వచనంగా నిలుస్తున్నాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా వార్షిక ప్రణాళిక భాగంగా నిర్వహించినటువంటి పలు పోటీ పరీక్షలలో, ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ముత్యాల పోచమ్మ ఊరేగింపుకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు ఆహ్వానం

**సూర్య జగిత్యాల**

శ్రీ శ్రీ ముత్యాల పోచమ్మ పలారం బండి ఊరేగింపు ఉత్సవంలో పాల్గొనాల్సిందిగా కోరుతూ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్‌కు ఆహ్వానం అందించారు. శ్రీ దుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమం ఆహ్వాన పత్రికను సేవా సమితి సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్‌ని ఆయన ఆయన నివాసంలో కలిసి అందజేసారు. ఈ కార్యక్రమంలో బాల ముకుందం తదితరులు ఉన్నారు.

# పార్టీ జిల్లాస్థాయి సమావేశంలో పాల్గొన్న మాజీ మేయర్

**సూర్య కరీంనగర్**



త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘనవిజయమే ఎజెండాగా భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో..సోమవారం నగరంలోని శుభ మంగళ కన్వెన్షన్ లో పార్టీ జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి మాజీ ఎమ్మెల్యే ఎం.ధర్మారావుతో, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డితో, ముఖ్యనాయకులతో కలిసి మాజీ మేయర్ వై.సునీల్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల మీద పెద్దఎత్తున పట్టు సాధించాలన్నారు. ఇందుకొరకు గ్రామ గ్రామాన ప్రజల్లోకి వెళ్లి ఇంటింటికి వారిని కలిసి కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో.. కేంద్ర ప్రభుత్వ పథకాలు, నిధులతో గ్రామపంచాయతీలు ఏ విధంగా అభివృద్ధి చెందాయో వివరించాలన్నారు. చేపట్టవలసిన కార్యక్రమాలపై దిశ నిర్దేశం చేశారు.

# ప్రమాదాలు చేసిన డ్రైవర్లకు మూడు రోజుల శిక్షణ ప్రారంభం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ డా.బీఆర్ అంబేద్కర్ బస్ స్టేషన్‌లో మేజర్, మైనర్ ప్రమాదాలు చేసిన డ్రైవర్లకు మూడు రోజుల శిక్షణా తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. రీజియన్‌లోని అన్ని డిపోలకు చెందిన డ్రైవర్లు బ్యాచ్‌ల వారిగా ఈ శిక్షణలో పాల్గొంటున్నారు. ప్రయాణీకుల భద్రత, రోడ్డుపై జాగ్రత్తలు, వాహనదారులు-పాదచారుల రక్షణ ప్రధాన లక్ష్యాలుగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ బి.రాజు, ఆర్టీసీ జోనల్ ఆసుపత్రి సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా.గిరిసింహారావు, డిప్యూటీ రీజనల్ మేనేజర్ పి.మల్లేశం పాల్గొని కీలక సూచనలు చేశారు.41 మంది డ్రైవర్లు, సేఫ్టీ వార్డెన్స్ టి.కొమురయ్య (హుస్నాబాద్), సి.హెచ్. లక్ష్మణ్ (కరీంనగర్-1) పాల్గొన్నారు.

# ఏసిపి మాధవిని పరామర్శించిన టిఎన్జీవో నాయకులు

**సూర్య కరీంనగర్**



హుజురాబాద్ ఏసిపి మాధవి భర్త పోలీస్ ట్రైనింగ్ సెంటర్లో డీఎస్పీగా విధులు నిర్వరిస్తున్న మహేష్ బాబు ఇటీవల హఠాత్తుగా గుండెపోటుతో మరణించగా కరీంనగర్‌లోని ఏసీపి నివాసంలోనీ వారి కుటుంబ సభ్యులను టిఎన్జీవో నాయకులు పంమార్శించినారు. డి.ఎస్.పి మహేష్ చిత్రపటానికి నివాళులర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి వారి మరణాన్ని తట్టుకునే శక్తిని ఆ భగవంతుడు ప్రసాదించాలని టిఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, కరీంనగర్ టిఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి కోరారు. పరామర్శించిన వారిలో కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, టీఎన్జీవో నాయకులు ఒంటెల రవీందర్ రెడ్డి, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మేందర్ సింగ్, ఉపాధ్యాయుల చంద్రశేఖర్, గంగారపు రమేష్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్, రాజమల్లయ్య, వెంకట్ రెడ్డి, కోటేష్ తదితర నాయకులు ఉన్నారు.

# స్థానిక ఎన్నికల్లో ముదిరాజులకు అవకాశం కల్పించాలి

**సూర్య, వీణవంక**



హైదరాబాద్‌లో ఫిషరీస్ మినిస్టర్ వాకటి శ్రీహరి ముదిరాజ్‌ను సోమవారం వీణవంక మండలం ఇప్పలపల్లి గ్రామానికి ఎల్లవేన సదయ్య కలిసి సమస్యలు ఆయన దృష్టికి తీసుకువచ్చి రాబోయే స్థానిక ఎన్నికల్లో ముదిరాజులకు ప్రత్యేకంగా అవకాశం కల్పించాలని మంత్రిని కోరారు. ఈ విషయంపై మంత్రి సానుకూలంగా స్పందించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సహాయ, సహకారాలు అందించి అవకాశాలు కల్పిస్తామని ఆయన అన్నారు. ఆయనతో పాటు లాల్లు ముదిరాజ్ దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలొ బండి మల్లేష్ ముదిరాజ్, ఎలవేణి సదయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు

**- ప్రతి పథకానికి రేషన్ కార్డు కీలకం - కొత్త రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్, కేకే మహేందర్ రెడ్డి**

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలు లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ జా,గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, ఆర్డీవో తహసిల్దార్ ముక్తార్ పాషా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ జా మాట్లాడుతూ.. వీర్నపల్లి మండలంలోని అర్హులైన 329 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని వెల్లడించారు. అలాగే ఇప్పటికే ఉన్న కార్డుల్లో మొత్తం 975 మందిని అదనంగా చేర్చామని వెల్లడించారు. రేషన్ కార్డు చాలా కీలకమైన డాక్యుమెంట్ అని, ఆధార్ కార్డు, కరెంట్ కనెక్షన్, ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు రేషన్ కార్డు ఉపయోగ పడుతుందని కలెక్టర్ తెలిపారు. నూతన రేషన్ కార్డు ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, ఫించన్ వంటి అనేక సంక్షేమ పథకాలకు అర్హత వస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇంకా కార్డు రాని వారు ఉంటే సమీపంలోని మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని తెలిపారు. అనంతరం కేకే మాట్లాడుతూ.. దేశంలో సన్నబియ్యం పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుం దన్నారు. మండలంలో అర్హులైన పేదవారికి ఆహార భద్రత కల్పించి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేశామని, రైతు భరోసా 9రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమచేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ రాముల నాయక్ ,ఎంపీడీవో బీరయ్య, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు సుద్ది లక్ష్మారెడ్డి,డీఎం సివిల్ సప్లై రజిత, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొమ్మటి నరసయ్య ,కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బొమ్మ తిరుపతి ,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు శివరామకృష్ణ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





# సింగరేణి కార్మికుల హక్కుల కోసం పోరాడే యూనియన్ టీబీజీకేఎస్

**- టీబీజీకేఎస్ నూతన ఇంచార్జ్, మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్**

**సూర్య-గోదావరిఖని**


సింగరేణి కార్మికుల సమస్యలపై పోరాడేందుకు బీఆర్ఎస్ పార్టీకి అనుబంధంగా పురుడుపోసుకున్న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఇంచార్జ్ గా బాధ్యతలు స్వీకరించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు సోమవారం సాయంత్రం ఇక్కడి ఆ యూనియన్ ముఖ్య నేతలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, సింగరేణి కార్మికులు ఘనంగా స్వాగతం పలికారు. టీబీజీకేఎస్ ఇంచార్జ్ హోదాలో మొదటిసారి గోదావరిఖని పట్టణానికి వచ్చిన ఆయన ముందుగా పట్టణంలోని రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళి ఘటించారు. తదుపరి ప్రధాన చౌరస్తాలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద పుష్ప గుచ్చాలు ఉంచి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణంలో పెద్ద ఎత్తున మోటార్ సైకిల్ ర్యాలీని కార్మికులు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు ఆత్మీయ సత్కారాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తనపై ఉన్న నమ్మకంతో సింగరేణి వ్యాప్తంగా విస్తరించి ఉన్న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి ఇంచార్జ్ గా బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందని అన్నారు. మహారాష్ట్రలోని రాజోరా బొగ్గు గనుల్లో ఒక దినసరి కూలీగా తన జీవన ప్రస్థానాన్ని ప్రారంభించి, తర్వాత 1976లో కొత్తగూడెంలో సింగరేణి లో ఉద్యోగం దొరికిందని, అక్కడ పని చేస్తున్న సమయంలో బదిలీపై రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి వచ్చినట్లు తెలిపారు. సింగరేణి కార్మికుల సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న తాను కార్మికుల సమస్యల పరిష్కారానికి హక్కుల సాధన, సదుపాయాల కల్పనకు పూర్తిస్థాయిలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సింగరేణిలో కార్మికుల కోసం పోరాడే యూనియన్ టీబీజీకేఎస్ మాత్రమేనని, భవిష్యత్తులో తాము చేసే పోరాటాలకు కార్మికులు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, దివాకర్ రావు, పుట్ట మధుకర్, బీఆర్ఎస్ నాయకులు కౌశిక హరి, టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంమూర్తి, నాయకులు తో పాటు పలువురు సీనియర్ నాయకులు నూనె కొమురయ్య, పర్లపెల్లి రవి, వడ్డేపల్లి శంకర్, జాహిద్ పాష, ముఖ్య కార్యకర్తలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రణవ్ బాబు ప్రత్యేక పూజలు

**సూర్య, హుజురాబాద్**


హుజురాబాద్ పట్టణంలోని కేసి క్యాంప్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాల యంలో సోమవారం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హుజురాబాద్ గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వన భోజన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘం సభ్యులతో ఆయన కలివిడిగా మాట్లాడి కుశల ప్రశ్నలు వేసి పలువురుతో పలు విషయాలను ప్రస్తావించారు. దేవాలయానికి ప్రణవ్ బాబు వచ్చిన సందర్భ ంగా వేద పండితులు నందకిషోరా చార్యులు, ఇతర పురోహితులు ప్రణవ్ బాబుకు ఘనంగా స్వాగతం పలికి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్ర మంలో గాయత్రి బ్రాహ్మణ సంఘం సభ్యులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.



# మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య - కథలాపూర్**



ప్రతి ఒక్కరు తల ఒక్క మొక్క నాటాలని వాటి పెంపకం వల్లే మానవ మనుగడ సాధ్యమవుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.సోమవారం మండలంలోని అంబారిపేట గ్రామంలోని శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయ ఆవరణలో మొ క్కలు నాటారు.ఆనంతరం ఇటీ వల మంజూరి అయిన రూ 14 లక్షల విలువైన 35 ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను పంపిణీ చేసీ మాట్లా డారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్క రి భాధ్యత అని ప్రతి ఒక్కరు మొక్క లను నాటి వాటిని సంరక్షిం చుకోవాలి సూచించారు.మొక్కలు నాటడం వల్ల వర్షాలు కురిసి భూగర్భ జలాలు పెరిగి రైతులు పంటలు పండడానికి నీటి కొరత లేకుండా ఉంటుం దని, వన్య ప్రాణులకు ఉపయోగం ఉంటుందని అన్నారు .రైతులకు ఏకా కాలంలో రెండు లక్షల ఋణ మాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్,రూ 500 లకే గ్యాస్ సిలెండర్,పేదవారికి ఇందిర మ్మ ఇళ్ల నిర్మాణం,రేషన్ కార్డులు,93 లక్షల పేద కుటుంబాలకు రేషన్ కార్డు ల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.సంక్షేమ పథ కాలతో పాటు అభివృద్ధి పనులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళుతున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి మేడిపల్లి, కథలాపూర్ మండలాల చిరకాల వాంఛ కలిగోట సూరమ్మ చెరువు పనులు పూర్తవుతుందని అన్నారు. అంతకు ముందు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంను ప్రారంభించి, ఓంకారేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**కాంగ్రెస్ పార్టీలో బి ఆర్ ఎస్ నాయకుల చేరిక**

యాదవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దానవేని మల్లేష్ యాదవ్ 20 మంది కార్యకర్తలతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆద్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ర నారయణ రెడ్డి, పి సి సి కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెలిచాల సత్యనారాయణ సమక్షంలో పార్టీ లో చేరారు.ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, నియోజక వర్గంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేస్తున్న అభివృద్ధి ని చూసి కాంగ్రెస్ పార్టీ లో చేరామని , బడుగు బలహీనవర్గాలకు వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, ఆకుల సంతోష్, కల్లెడ గంగాధర్,జవ్వాజి ఆదిరెడ్డి,జవ్వాజి రవి, వెగ్యారపు శ్రీహరి, గొపిడి ధనంజయ రెడ్డి, పులి హరి ప్రసాద్, భైర దేవ్ యాదవ్, కట్ట శంకర్, లింగా రావు,బజాజ్ మహేష్, షేర్ నర్శ రెడ్డి, మ్యాదర వేణి రాజు ఉన్నారు.

# జగిత్యాలలో అభివృద్ధి పనులు అస్తవ్యస్తం

**- రోడ్లు ఉన్న చోటే మళ్ళీ రోడ్ల నిర్మాణాలు**

**- డ్రైనేజీల నిర్మాణం అవసరం ఒక చోట ప్రతిపాదనలు మరొచోట**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలో కొద్దిరోజులుగా అభివృద్ధి పనులు అస్తవ్యస్తంగా కొనసాగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. రోడ్ల నిర్మాణాలు అవసరం ఉన్న ప్రాంతా లను వదిలి, ఇప్పటికే రోడ్లు ఉన్న చోట మళ్ళీ సిసి రోడ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. డ్రైనేజీల నిర్మాణం భవిష్యత్ తరాలకు ఇబ్బంది కలిగే విధంగా నిర్మిస్తున్నా రని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. జగిత్యాల పట్టణంలోని 8 వ వార్డులో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై స్థానికులు విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికె సిసి రోడ్డు ఉన్న చోట మళ్ళీ సిసి రోడ్డు వేస్తున్నారని, వార్డు పరిధిలోని ఓ మాజీ ప్రజా ప్రతినిధి ఇంటి చుట్టు అవసరం లేకున్నా రోడ్లను నిర్మిస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే వార్డు లో చాలా వరకు మట్టి రోడ్లే ఉండటం గమనార్హం. ఇదిలా ఉండగా ఈ వార్డు నుండి నర్సింగాపూర్ వెళ్లే రోడ్డు వైపు అపార్ట్ మెంట్లు, ఖాళీ స్థలాలు ఎక్కువగా ఉండగా డ్రైనేజీ ఇక్కడ నిర్మించాలని, అయితే అధికారులు రోడ్డు కు అవతలివైపు డ్రైనేజీ నిర్మాణానికి పూనుకుంటున్నారని ఇక్కడి ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇలా డ్రైనేజి నిర్మించడం వల్ల అపార్ట్ మెంట్ల మురికి నీరు, కాలనీ మురికి నీరు డ్రైనేజీ లో చేరి స్థాయికి మించి మురికి నీరు రోడ్లపై ప్రవహించి ఆ ప్రాంతం అంతా దుర్గంధభరితం అవుతుందని పలువురు వాపోతున్నారు. అపార్ట్ మెంట్లను ఆనుకొని డ్రైనేజి నిర్మాణం చేసినట్టయితే ఫ్యూచర్ లో ఇండ్ల నిర్మాణాలు చేసుకునే వారికి కూడా రోడ్డు ను త్రవ్వి పైపు లైన్ వేసే అవసర ముండదని ఇక్కడి ప్రజలు చర్చించుకుం టున్నారు. ఇప్పటికైనా అధికారులు జగిత్యాల పట్టణ పరిధిలో కొనసాగు తున్న అభివృద్ధి పనులు ప్రజలకు ఉపయోగపడే విధంగా కొనసాగించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# 240 కోట్లతో చెరువులు, సాగునీటి వనరుల అభివృద్ధి

## - ఎంసీసీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

సూర్య, చొప్పదండి



పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా – సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా మండలంలోని సాంబయ్యపల్లె, గుమ్లాపూర్ గ్రామాల్లో గ్రామ ఇంచార్జులు కదారి శంకర్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్,గ్రామశాఖ అధ్యక్షులు పెరుక శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడంతో పాటు ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధిని వేగవంతం చేస్తున్నామన్నారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో 240 కోట్ల రూపాయల నిధులతో మండలంలోని గుమ్లాపూర్, సాంబయ్యపల్లె, కాట్నపల్లి గ్రామాల చెరువులను నింపడంతో పాటు 26 వేల ఎకరాలకు సాగునీరు అందించే పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. మండలాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించామన్నారు. రాబోవు రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించి ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, మార్కెట్ డైరెక్టర్లు కొత్తపల్లి నవీన్, చుప్ప శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ దుంపల మోహన్, మాజీ ఎంపిటిసిలు కట్టెకోల లక్ష్మణ్, గాజంగి రాములు, బీసవేని ఓదెలు, మాజీ సర్పంచ్ మండల లచ్చయ్య, మాజీ ఉపసర్పంచ్ అనిల్, కోలపురి శ్రీకాంత్, కొత్తపల్లి కరుణాకర్, లింగంపల్లి మల్లయ్య, ఆవుల ఐలయ్య, ఉదారం వేణు, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు,ఆత్మ ఛైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు ముద్దం తిరుపతి, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్, మునిగాల చందు, మావురపు రాములు, గుర్రం రమేష్ గౌడ్, కాసు వేణుగోపాల్ రాజు, జాడి రాజు, జక్కుల అనిల్ కుమార్, పత్తిపాక నరేష్, పెరుమాండ్ల రవి, ఈర్ల స్వామి, ఆకుల సురేష్, సత్తు శ్రీనివాస్, గొల్లె సంపత్, కొట్టె చందు,కళ్యాణపు శ్రీనివాస్, బండారి రాజేష్, కూకట్ల రాజేష్, సముద్రాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత, బడుగు బలహీన వర్గాలం ఏకమవుదాం

### - భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్

### -ఘనంగా భీమ్ ఆర్మీ 10 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సూర్య, వేములవాడ



వేములవాడ పట్టణ కేంద్రంలో భీమ్ ఆర్మీ పదవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా అధ్యక్షుని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భీమ్ ఆర్మీ 10 సంవత్సరాల క్రితం ఉత్తరాది రాష్ట్రాల్లో అగ్రవర్ణ లు దళిత సమాజంపై చేస్తున్న ఆధిపత్య ఆగడాలకు వ్యతిరేకంగా ఆనాటి యువ న్యాయ విద్యార్థులైన చంద్రశేఖర ఆజాద్, వినయ్ రతన్ సింగ్, సతీష్ కుమార్ కలిసి 2015 జూలై 21న ఏర్పాటు చేసి దేశంలో అట్టడుగు వర్గాలను బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి వారికి జరిగే అన్యాయాలపై పోరాటాలకు సిద్ధమయ్యారని అన్నారు. మహాత్మా పులే, పెరియార్ ,అంబేద్కర్,కన్షిరం లాంటి మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ వారి ఆలోచన విధానాములో బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుతూ వారిని సంఘటితం చేస్తూ దేశములో నేటికీ దళిత బహుజన వర్గాలపై రైతులు పైన ఎక్కడ అన్యాయం జరిగిన వారికి అండగా భీమ్ ఆర్మీ నిలబడుతు వస్తుందని అన్నారు. ఈ 10 సం ల కాలములో ప్రజా వ్యతిరేక విధానాలపై అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించి ఘనత భీమ్ ఆర్మీ ది అని అన్నారు. నేటి యువత భీమ్ ఆర్మీ పోరాటాలను స్ఫూర్తి గా తీసుకొని అగ్రవర్ణ కులాలు ఆధిపత్య ధోరణి పై, విద్యా, వైద్యా ,రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటానికి సిద్ధం అవ్వాలని అన్నారు. అలాగే రానున్నటువంటి స్థానిక సంస్థల ఎలక్షనులో చదువుకున్న యువత . బడుగు బలహీనర్గాలు బహుజన సమాజం ఆధిపత్య పాలకులకు లొంగకుండా ఐక్యాం అవుతూ వారసత్వ రాజకీయాలను స్వస్తి పలికేలా ఎదురొడ్డి స్థానిక సంస్థల నిలబడి గెలవాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలో అన్ని స్థానాల్లో భీమ్ ఆర్మీ పోటీ చేస్తుంది అని అన్నారు. భీమ్ ఆర్మీ చేస్తున్న పోరాటాలకు బహుజన యువత కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరీష్,వినయ్, రాజు ,ప్రశాంత్,నాగరాజు,గోపి, విజయ్, సతీష్,మధు,అరుణ్, సురేష్,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ కె ఆపన్నహస్తం ఆధ్వర్యంలో బోనాల పండుగ

సూర్య, సెంటినరీ కాలనీ

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో ఆర్ ఎస్ కె ఆపన్న హస్తం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. ఆర్ఎస్ కె నిర్వాహకులు రేండ్ల శారదకుమారస్వామి మహిళలతో కలిసి బోనాల పండుగ జరుపుకున్నారు. గ్రామాన్ని చల్లగా చూడాలని వారు కోరారు. మహిళలతో ఊరేగింపులు జరిపారు.

## 'ఖని' లో మహా సుదర్శన, శ్రీ రాజశ్యామల త్రయాహ్నిక యజ్ఞం ప్రారంభం

సూర్య-గోదావరిఖని:



రాష్ట్రీయ సాధు సంరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు తూడి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో లోక కళ్యాణార్థం మహా సుదర్శన, శ్రీ రాజశ్యామల త్రయాహ్నిక యజ్ఞ మహోత్సవం ప్రారంభమైంది. స్థానిక జీఎం కాలనీలోని సత్యసాయి నిలయం లో ప్రారంభమైన ఈ మహాయజ్ఞ మూడు రోజులపాటు జరుగనుండగా వివిధ రాష్ట్రాల నుండి పలువురు పీఠాధిపతులు హాజరుకానున్నారు. మొదటి రోజైన సోమవారం నాడు వేదమంత్రోచ్ఛరణాల మధ్య మహాగణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనము, పంచగవ్య ప్రాసన, ప్రధాన బ్రాహ్మణ కలశ స్థాపన, శ్రీచక్ర నవార్చన, అగ్ని ప్రతిష్ట, గణపతి, రుద్ర హోమం మహానివేదన, మంత్రాపుష్పం వంటి పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ రాజ రాజేశ్వర పీఠాధిపతి అంబికేశ్వర నంద స్వామి, శ్రీశ్రీశ్రీ త్రిశక్తి షణ్ముఖనంద స్వామి, శ్రీశ్రీశ్రీ కరుణనంద గిరి స్వామి, శ్రీ మాత మహేశ్వరి, శ్రీశ్రీశ్రీ అభినవ కల్యాణ నంద భారతి స్వామి, శ్రీశ్రీశ్రీ రాఘవేంద్ర స్వామి వార్లు విచ్చేసి మహా యాగాన్ని నిర్వహించారు. ఈ యజ్ఞంలో పాల్గొనే భక్తుల కోరికలు నెరవేరడం, వారికి అష్టైశ్వర్యాలు, జ్ఞానం, వాక్చాతుర్యం, రక్షణ, విముక్తి వంటి వాటిని అమ్మవారు కల్పిస్తారని, ఇంకా రెండు రోజులపాటు జరిగే యజ్ఞంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దయ, అనుగ్రహం పొందాలని నిర్వాహకులు కోరారు. మొదటిరోజు జరిగిన యజ్ఞంలో త్రిశక్తి మాత స్వచ్ఛంద సేవ సమితి సభ్యులతోపాటు అరవింద్, మహేష్, మచ్చ విశ్వాస్, మీసాల కృష్ణ, కుమారస్వామి, అమ్మ రాజు, మల్లేశ్వర్ రావు, శంకరయ్య, బంగారి సునీల్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మూలవాగు వద్ద రోడ్డు తెగింపు - పోలీసులు అప్రమత్తంగా చర్యలు

సూర్య, కోనరావుపేట




కోనరావుపేట మండలం లో నిజామాబాద్ నుంచి మామిడిపల్లి మార్గంలో మూలవాగు వద్ద ఉన్న రహదారి ఇటీవల కురిసిన కుండపోత వర్షాలకు పూర్తిగా తెగిపోవడం వల్ల వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.ఈ విషయం తెలిసిన వెంటనే కోనరావుపేట ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ప్రజలు ప్రమాదంలో పడకుండా ఉండేందుకు అక్కడ తాత్కాలికంగా బారికేడ్లు ఏర్పాటు చేసి, రాహదారిపై వాహనాల రాకపోకలను నిరోధించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆ మార్గాన్ని ఉపయోగించకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఉపయోగించాలని ఎస్సై సూచించారు. సంబంధిత శాఖలు రోడ్డు మరమ్మతులకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఏ విచారణకైనా సిద్ధం...సెస్ డైరెక్టర్ దారుణం లక్ష్మీనారాయణ

సూర్య సిరిసిల్ల టౌన్



బ్యాక్ బిల్లింగ్ విషయంలో తాను ఎవరి దగ్గర డబ్బులు తీసుకోలేదని, సహకార సంఘంలో తనకున్న అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని పాలిస్టర్ అసోసియేషన్ వారి సమస్యను పరిష్కరించేందు కు తన సహకార తీసుకున్నారని దీనిపై ఏ విచారణకైనా సిద్ధంగా ఉన్నానని సెస్ సిరిసిల్ల డైరెక్టర్ దారుణం లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొందరు కావాలనే బురదజల్లే ప్రయత్నం చేశారని ఎవరి దగ్గర డబ్బులు తీసుకోలేదని ఏ డైరెక్టర్ కు డబ్బులు పంచలేదని బ్యాక్ బిల్లింగ్ విషయంలో సహాయ సహకారాలు అందించానే తప్ప ఎవరి వద్ద డబ్బులు తీసుకోలేదని ఏ విచారణకైనా సిద్ధమని వారు అన్నారు.

## కేటీఆర్ ను విమర్శించే నైతిక హక్కు లేదు..మాట్ల మధు

సూర్య సిరిసిల్ల టౌన్



అభివృద్ధి చేసిన నాయకుని పట్టుకొని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తి లేదని, జరిగిన అభివృద్ధి కళ్ళముందు కనిపిస్తుంటే కళ్ళు లేని కబోదిలా బిజెపి,కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్నారని సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు మాట్ల మధు అన్నారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిరిసిల్లలో జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేక బిజెపి కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బిజెపి నాయకుడు పది సంవత్సరాలు టీఆర్ఎస్ కండువా కప్పుకొని బతికావని అది గుర్తుంచుకోవా లన్నారు.కండువా మారగానే అభివృద్ధి కనిపించదా అని ప్రశ్నించారు.టీఆర్ఎస్ లో ఉన్నప్పుడు సిరిసిల్లలో జరిగిన అభివృద్ధి వల్ల తన భూములకు రేట్లు బాగా వచ్చాయని చెప్పుకున్నా వ్యక్తి ఇప్పుడు అభివృద్ధి జరగలేదని మాట్లాడితే ప్రజలు సహించారని అన్నారు.కేటీఆర్ ను తిట్టినంత మాత్రాన గొప్పోడివి కాలేవని,నీ రాజకీయ చరిత్ర ప్రజలందరికీ తెలుసని అన్నారు. ఇప్పటికైనా తప్పుడు మాటలు మాట్లాడడం మానుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు మాట్ల మధు, మాజీ సర్పంచ్ కొయ్యడ రమేష్,సిలివేరి చిరంజీవి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## టి యు డబ్ల్యూ జే పెద్దపల్లి జిల్లా ఎథిక్స్ కమిటీ కో కన్వీనర్ గా మేకల మల్లేష్ యాదవ్


### - పెద్దపల్లి జిల్లా టి యు డబ్ల్యూ జే ఈసీ మెంబర్ గా శ్రీమంతుల కొండాల్

సూర్య, కాల్వ శ్రీరాంపూర్

టి యు డబ్ల్యూ జే పెద్దపల్లి జిల్లా ఎథిక్స్ కమిటీ కో కన్వీనర్ గా జర్నలిస్టులు మేకల మల్లేష్, ఈసి మెంబర్ గా శ్రీమంతుల కొండాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికకు సహకరించిన టీయూడబ్ల్యూజే ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు నగునూరి శేఖర్, టి యు డబ్ల్యూ జె రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్ర సంపత్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు మల్లావజ్జల వంశీ విద్యానంద్, జిల్లా కార్యదర్శి అశోక్ కు మేకల మల్లేష్ యాదవ్, శ్రీమంతుల కొండాల్ కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలపై కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

## సమస్యలపై శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు చందుర్తి డిటీఎఫ్ వినతిపత్రం

సూర్య చందుర్తి



రాజన్న సిరిసిల్ల జిల్లా లో జరిగిన వర్క్ అడ్జస్ట్మెంట్ గత నెలలో ఉన్న విద్యార్థుల సంఖ్య ప్రకారం చేయడం జరిగిందని దీని వల్ల ఉపాధ్యాయులు ఇబ్బంది కి గురవుతున్నారని ప్రస్తుత విద్యార్థుల సంఖ్య ప్రకారం ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ చందుర్తి మండలశాఖ వినతిపత్రం అందజేశారు అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్కావెంజర్స్ వర్కింగ్ పర్సన్ కి జీతాలు పెండింగ్ లో ఉన్నందువల్ల చాలా ఇబ్బంది పడుతున్నందున వెంటనే వారికి వేతనాలు విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డి టి ఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షులు అవురం సుధాకర్ రెడ్డి,జిల్లాప్రధానకార్యదర్శి వంగ తిరుపతి, స్టేట్కౌ న్సిలర్లు దొంతుల శ్రీహరి, జిల్లా కౌన్సిలర్లు గడపర్తుపతిరావు ,గుండ బోయిన శ్రీనివాస్,నిజానపు పరుశురాములు, మేడిశెలిమెల దశరథం ,వివిధ మండలాల బాధ్యులు మెట్ల మహేష్ ,వెంగలి శ్రీనివాస్, లక్ష్మీనారాయణ,వనపర్తి మల్లేశం, బానోతు రాజు, ఈగ శ్రీనివాస పాల్గొన్నారు.

# ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీ చేసేందుకు బిజెపి సిద్ధంగా ఉంది...

## - సిరిసిల్ల మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడెపు రవీందర్

సూర్య వీర్నపల్లి

వీర్నపల్లి మండల కేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షులు మాలత్ లక్పతి నాయక్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల సమావేశం సోమవారం నిర్వహించారు. సిరిసిల్ల మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడెపు రవీందర్ హాజరయ్యారు. కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీ చేసేందుకు బిజెపి సిద్ధంగా ఉంది. గ్రామాల్లో అభివృద్ధి పనులకే కాదు, గ్రామీణ ప్రాంతవాసులకు సంక్షేమ పథకాలను అందిస్తున్నది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమే. ఇదే అభివృద్ధి మంత్రాన్ని ప్రజలకు వివరిస్తాం, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరేస్తాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి, గ్రామ



స్థాయి వార్డ్ మెంబర్ నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బీజేపీ అభ్యర్థులే గెలవాలనీ, కార్యకర్తల బలం ఉన్న పార్టీ బీజేపీదే, వారి కష్టం ఎప్పుడూ మర్చిపోము. భారత ప్రధాని మోడీ సర్కార్ మూడు నెలల రేషన్ బియ్యం ఇచ్చిందని ,రైతులకు బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ మోసం చేసిందని, దేశంలో మతం పేరుమీద ఓట్లు అడిగిన పార్టీ కాంగ్రెసని అన్నారు. రేవంత్ రెడ్డి కేబినెట్‌లో ఎంత మంది బీసీలు ఉన్నారు? కుల గణన ప్రకారం కనీసం 8 మంత్రిత్వ పదవులు కూడా ఇంకా లేదని, మతపరమైన రిజర్వేషన్లు ఉండకూడదని బీఆర్ అంబేద్కర్ స్పష్టం చేశారు. ఆ రాజ్యాంగాన్ని మేము గౌరవిస్తాం. రాష్ట్రంలో వేలాది గ్రామాలకు అభివృద్ధికి నిధులు మంజూరు చేసింది బిజెపి కేంద్ర ప్రభుత్వమే. గ్రామాల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించండి అని కార్య కర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు, బట్టు పిరియా, ఉపాధ్యక్షులు లకవత్ రాజు, గంగాధర్ కుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర దేవేందర్ రెడ్డి, ప్రకాష్, రమేష్,వెంకటేష్, రవి, శ్రీనివాస్, రజనీ కాంత్, శేఖర్, లక్ష్మీ రాజ్యం, గజంలాల్, మోహన్, దిలీప్, కే రమేష్, మండలాల పధాధికారులు, వివిధ మోర్చా జిల్లా నాయకులు, తాజా మాజీ సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## కాళేశ్వరం జలాలతో ఎగువ మానేరు ప్రాజెక్టు నింపాలి

### - ఎగువ మానేరులో క్రికెట్ ఆడి నిరసన తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

సూర్య గంభీరావుపేట



కాళేశ్వరం జలాలతో ఎగువ మానేరు ప్రాజెక్టు నింపాలని సోమవారం బిఆర్ఎస్ నాయకులు ఎగువ మానేరు ప్రాజెక్టులో క్రికెట్ ఆడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు ఎడబోయిన రత్నాకర్ మాట్లాడుతూ, వర్షాలు కురవక కరువు పరిస్థితులు వస్తాయని మాజి ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు దూరదృష్టితో ఆలోచించి రైతులకు సాగునీరును ప్రజలకు త్రాగునీరును అందించాలని దృఢ సంకల్పంతో ప్రతిష్టాత్మకంగా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని అన్నారు. ప్రస్తుతం వర్షాలు కురవడం లేనందున కాళేశ్వరంలోని మోటార్లు ఆన్ చేసి నీటిని ఎత్తిపోసి ప్రాజెక్టులను నింపి మల్లన్న సాగర్ నుండి కూడవెల్లి వాగు ద్వారా వెంటనే నీటిని ఎగువ మానేరుకు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్మాల గ్రామశాఖ అధ్యక్షుడు ఆకునూరి రాజేందర్, మాజీ సర్పంచ్ ఎడబోయిన రాజు,నాయకులు వొన్నాల వెంకటేష్, శేఖర్ గౌడ్, రాజ బోయిన ఆంజనేయులు, గొర్రె కిషోర్, గొర్రె సుదర్శన్, గిరిగంటి సత్యం, బండి రాజు తదితరులు పాల్గొన్నారు.

## గునుకుల కొండాపూర్ శ్రీ నల్ల పోచమ్మ భక్తులకు సన్మానం

### - నేటి యువత ఆధ్యాత్మికతను కలిగి ఉండాలి

### - సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్

సూర్య గన్నేరువరం

నేటి యువత ఆధ్యాత్మికతను కలిగి భక్తి పారవశ్యాంతో మెలుగాలని తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ అన్నారు. మండలంలోని గునుకుల కొండాపూర్‌లో శ్రీ నల్ల పోచమ్మ భక్తులను సోమవారం కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు లింగంపల్లి నాగరాజు తో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హన్మండ్ల భాస్కర్ మాట్లాడుతూ సమాజంలో చరిత్రలు కుంటి పడిపోకుండా నాటక ప్రదర్శనలు చేయడం సంతోషకరమన్నారు. శ్రీ నల్ల పోచమ్మ నాటక ప్రదర్శనతో గునుకుల కొండాపూర్ గ్రామం శ్రీ నల్ల పోచమ్మ నామస్మరణంతో మారు మ్రోగింది. నేటి యువత ఇలాంటి నాటక ప్రదర్శనలు చేయడం ద్వారా భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు లింగంపల్లి నాగరాజు నల్ల పోచమ్మ కమిటీ అధ్యక్షులు జాగిరి శ్రీనివాస్ గౌడ్ ప్రధాన కార్యదర్శి న్యాలపట్ల శంకర్ గౌడ్ సలహాదారులు కొరివి కొమురయ్య లింగంపల్లి అనిల్ భక్తులు న్య లపట్ల రాజు గొల్లపల్లి బాలయ్య కొరివి విజయ్ కొరివి రాములు కొరివి రవి అనుమాండ్ల ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ సభ్యుల నిధుల మహిళ సంఘ భవన నిర్మాణానికి ఐదు లక్షల నిధులు...

### - బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి

సూర్య వీర్నపల్లి



వీర్నపల్లి మండల కేంద్రంలో జీవన జ్యోతి మహిళా సంఘం వారికి పార్లమెంట్ సభ్యుల నిధుల నుండి వారి సంఘ భవన నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఈరోజు కేటాయించడం జరిగిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డి బోయిన గోపి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మరి గత పది పదిహేను సంవత్సరాల నుండి వాళ్లు స్థలాన్ని కలిగి ఉన్నారు. తప్ప ఎన్నికలు రాగానే రాజకీయ పార్టీలు రావడం కొబ్బరికాయలు కొట్టడం వెళ్లిపోవడం ఇంతవరకు అక్కడ ఇలాంటి పని కూడా ప్రారంభం కాలేదు ఒక సమావేశంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు పెద్దలందరినీ మహిళా సంఘం భవన కి ఇక్కడ స్థలం ఉంది మరి ఇంతవరకు ఎవరు కూడా ఒక రూపాయి కూడా నిధులు పెట్టలేదు మరి మేము ఏ రకంగా నిర్మాణం చేసుకోవాలని అడగగానే ఎవరో పార్లమెంట్ సభ్యులను కోరడంతోనే వెంటనే ఐదు లక్షల రూపాయల బిల్డింగ్ శాంక్షన్ చేశారని అన్నారు. అనంతరం జీవనజ్యోతి మహిళా సంఘ సభ్యులు మాట్లాడుతూ.. బిజెపి మండల అధ్యక్షుడు లక్పతి జిల్లా అధ్యక్షుడు రెడ్డి వేణు గోపికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు లక్పతి, మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు, బట్టు పీరియ, ఉపాధ్యక్షులు లకవత్ రాజు, గంగాధర్ కుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర దేవేందర్ రెడ్డి,ప్రకాష్, రమేష్, వెంకటేష్, రవి ,శ్రీనివాస్, రజనీకాంత్, శేఖర్, లక్ష్మిరాజ్యం,గజంలాల్, మోహన్, దిలీప్, కే రమేష్, మండలాల పధాధికారులు, వివిధ మోర్చా జిల్లా నాయకులు జీవనజ్యోతి మహిళా సంఘం అధ్యక్షురాలు నీలం కవిత సభ్యులు పాల్గొన్నారు.

## చొప్పదండి పీఏసీఎస్ పాలకవర్గానికి ఘన సన్మానం

సూర్య,చొప్పదండి



చొప్పదండి ప్రాథమిక సహకార సంఘం ఇటీవల ఉత్తమ సేవా అవార్డు ను అందుకున్న సందర్భంగా సంఘం అధ్యక్షుడు వెల్మ మల్లారెడ్డి, వైస్ చైర్మన్ ముద్దం మల్లేశ్, డైరెక్టర్లు గుర్రం ఆనంద్ రెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డిలను విజయనగరం రెడ్డి రైతు సంఘం ఉపాధ్యక్షులు ఉస్కె రాజశేఖర్ రెడ్డి సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే చొప్పదండి ప్రాథమిక సహకార సంఘాన్ని అభివృద్ధి చేసి ఇతర సంఘాలకు ఆదర్శంగా నిలిపిన పాలకవర్గాన్ని అభినందించారు. సంఘ అభివృద్ధికి తోడ్పడుతూ సంఘం లో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్న సంఘ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి ని అభినందించారు. కార్యక్రమంలో కొమ్ముల హనుమంత రెడ్డి, గుర్రం జగన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ చదరంగ దినోత్సవం వేడుకలు

సూర్య కరీంనగర్




అంతర్జాతీయ చదరంగ దినోత్సవం పురస్కరిం చుకొని స్థానిక భగత్ నగర్‌లోని జీనియస్ చెస్ అకాడమీలో వినూత్నంగా అంతర్జాతీయ చదరంగ దినోత్సవం వేడుకలను నిర్వహించా రు. చిన్నారులకు చందరంగ విభాగానికి సంబంధించిన సృజనలను వెలిగి తీయడానికి డ్రాయింగ్, ఉపన్యాస, వ్యాసరచన చిత్రలేఖనం, కాంపిటీషన్ తో పాటు మేథా పరీక్షలు కూడా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమా నికి అతిథులుగా డాక్టర్ వర్షి మానసిక వైద్యనిపుణులు, విజయప్రసాద్ నలుమాసు కవి తెలుగుబోధకులు, జి. శ్రీనివాస్, ఏ ప్రవీణ్ కుమార్ సాఫ్ట్వేర్ ఇంజనీర్, కంకటి అకాడమీ ఫౌండర్, కంకటి అనూప్ కుమార్ అకాడమీ డైరెక్టర్ పాల్గొన్నారు. అతిథులు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిం చడం చిన్నారులకు ఎంతో లాభదాయకమని కొనియాడారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు వారి వారు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్మెంట్‌లో జరిగిన అవకతవకలను సరిచేయండి

### - టీపీటీఈఎఫ్ డిమాండ్

సూర్య కరీంనగర్



కరీంనగర్ జిల్లా ఉపాధ్యా యుల వర్క్ అడ్జస్ట్మెంట్ ప్రక్రియలో నిబంధనలకు విరుద్ధంగా పోస్టుల కేటా యింపులు జరిగాయని టీపీటీఈఎఫ్ జిల్లా నాయ కులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా లోని ఇల్లంతకుంట, వీణవంక, గన్నేరు వరం మండలాల నుండి దూరంగా ఉన్న కరీంనగర్ మండలానికి సర్దు బాట్లు జరగడం, ఎస్జీటీలను హై స్కూల్ సీట్లకు పంపించడం, హుజూరా బాద్ వంటి పాఠశాలలో విద్యార్థుల అధిక సంఖ్య ఉన్నా ఉపాధ్యాయుల పోస్టులు తగ్గించడం అన్యాయమని ఆరో పించారు.ఈ ప్రక్రియలో జరిగిన అవకతవకలను వెంటనే సవరిస్తూ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేయాలని టీపీటీఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు జంకె రామ చంద్రరెడ్డి, ప్రధాన కార్యదర్శి వేల్పుల బాలయ్యలు, రాష్ట్ర కౌన్సిలర్ అర్కాల శ్రీనివాస్ విద్యాశాఖను కోరారు. ఉపాధ్యాయుల న్యాయం కోసం అవస రమైన చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు.

## అక్బర్‌కు అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా పదోన్నతి

సూర్య, హుజురాబాద్



సహకార శాఖ లో సీనియర్ ఇన్స్పెక్టర్‌గా పని చేస్తున్న హుజురాబాద్ పట్టణానికి చెందిన టిఎన్జీవోస్ ఉపాధ్యక్షులు మహమ్మద్ జలాలుద్దీన్ అక్బర్‌కు అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా పదోన్నతి లభించింది. అక్బర్‌కు పదోన్నతి లభించడం పట్ల సోమవారం హుజురా బాద్‌లో ఆయనను పలువురు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఉద్యోగ రంగంలో మరిన్ని పదోన్నతులు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డివిజన్ మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్ మెంట్ కమిటి అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్, జామే మజీద్, ముఫ్తి, ఎండి. షాకిర్, అహ్మద్, మిర్జా ఇమ్రాన్ బేగ్, ఎండి. సోహెల్, ముజామిల్, నవాబ్ ఖాన్, అబ్దుల్ అజీజ్ బాబా, జానీ పాషా, సల్మాన్ మొహమ్మద్ నూర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కరంట్ షాక్ తో గేదె మృతి

సూర్య కొడిమ్యాల

కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామ శివారు లోని విద్యుత్ ట్రాన్స్ఫారం వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో చెప్యాల గ్రామానికి చెందిన గోగురి శ్రీనివాస్ రెడ్డి అనే రైతుకి చెందిన నలభై వేల రూపాయల విలువగల గేదె మృతి చెంది నట్లు రైతు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ..

### - జిల్లా బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శిగా మల్లేష్ యాదవ్

సూర్య కోనరావుపేట

గొల్లపల్లి వట్టిమల్ల గ్రామానికి చెందిన నూనె మల్లేష్ యాదవ్‌ను తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శిగా నియమించారు. ఈ నియామకాన్ని జిల్లా అధ్యక్షుడు బత్తుల మహేందర్ యాదవ్ ప్రకటించారు.తననియామకానికి సహకరిం చిన రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి, రాష్ట్ర విద్యార్థి సంఘం అధ్యక్షుడు పెంట అజయ్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ...బీసీల ఐక్యత, అభివృద్ధికి కృషి చేస్తానని, రానున్న ఎన్నికల్లో బీసీ గెలుపుకోసం పని చేస్తానని తెలిపారు.